కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్సిన్ అమోఘ ఔషధము!!!
చిత్తరములకు గ్రంధే రఘురామ గుప్త
అమర జ్యోతి పౌడర్స్ నూజివీడు. కర్నూలు జిల్లా.

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 177] విజయవాడ • 11-9-1964 శుక్రవారం [6 పేజీలు 7 పై.

మంత్రుల అవినీతి ఆరోపణలపై విచారణ జరుపుతున్న కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సన్యాల్ హత్య

• ప్రధాని మొదలైన ముఖ్యుల నివాస గృహాలప్రాంతంలో దారుణసంఘటన

నాగార్జునసాగర్‌ను కేంద్రం తీసుకొనే ప్రతిపాదనలేదు

రాజ్యసభలో శ్రీ కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం తీసుకొనే ప్రతిపాదన ఏదీలేదని నేడు రాజ్యసభలో నీటి పారుదలశాఖమంత్రి శ్రీ కె. ఎల్. రావు ఒక ప్రశ్నకు సమాధానంఇచ్చారు.

"ఆంధ్ర ప్రభుత్వం ఆ పనిని దక్కుగా నిర్వహిస్తూంది. ప్రాజెక్టు నిర్మాణం త్వరిత పరచడానికి డబ్బు కావాలి. అదే సమస్య. దానిని గురించి ప్రభుత్వం పరిశీలిస్తూవుంది."

నెహ్రూ నాణేలు

న్యూఢిల్లీ సెప్టెంబరు 9

శ్రీ నెహ్రూ జన్మదినం నవంబరు 14 నాడు నెహ్రూ బొమ్మతో రూపాయి నాణేలు, అర్ధరూపాయి నాణేలు విడుదల చేయబడతాయి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

భువనేశ్వర్, విశాఖపట్టణాలను కలుపుతూ ఒక కొత్త విమాన సర్వీసును ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషను అక్టోబరు 1 వ తేదీనుంచి ప్రారంభిస్తారనీ, ప్రస్తుతం వున్న బహుళ సర్వీసులలో దేనినీ నిలిపివేసే ఉద్దేశం లేదని కేంద్ర విమాన యాత్రా శాఖ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో యివాళ రాజ్యసభలో శ్రీ యం. ఏ. భార్గవ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియ చేశారు.

ఈ హత్య వెనుక రాజకీయ కుట్ర ఉండవచ్చునని పార్లమెంటులో అనుమానం వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

కొంతమంది మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తు కొనసాగిస్తున్న భారత ప్రభుత్వ న్యాయవాది 'హెచ్. యన్. సన్యాల్‌ను 8 వ తేదీ అర్ధరాత్రి ఆయన స్వగృహంలో హత్య చేశారు

మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై సన్యాల్ దర్యాప్తు కొనసాగిస్తూ వుండగా ఈ హత్య జరగడం ముందుగానే వధకం ప్రకారం జరిపిన హత్యగా భావించవలసి వస్తూవుందని పార్లమెంటులో సభ్యులు తమ అనుమానాన్ని వ్యక్తంచేశారు ఈహత్య వెనుక రాజకీయ కుట్ర వుందేమో ప్రభుత్వం కనుగొనాలని కూడా కోరారు.

ప్రధానమంత్రి నివాసానికి సమీపంలోనే సన్యాల్ గృహం వున్నది. ఆయన భార్యా, కూతురూ నేటి పాయంత్రం కలకత్తా నుండి ఇక్కడకు రావలసివుంది.

ప్రస్తుతం అదున ఒక్కడే ఆ యింటిలో ఉన్నారు.

సన్యాల్ కట్టుకున్న ధోవతితోనే ఆయన పడకగదిలో గొంతుకు ఉరిపోసి చంపినట్లు కనుపిస్తూవుందని పోలీసు డిప్యూటీఇన్‌స్పెక్టరు జనరల్ పత్రికలవారితో చెప్పారు.

తలుపులన్నీ లోపల గడియపెట్టి వుండగా హంతకులు లోన ప్రవేశించడం చాలాచిత్రంగా వుందనీ, ఏకఱువునూ బద్దలుకొట్టి తెరచినట్లు కనిపించడంలేదనీ ఆయన అన్నారు.

గదిలో వున్న జినపపెట్టెను బద్దలుచేయడానికి హంతకులు విపలయత్నం చేసినట్లుకూడా గోదరిస్తుందని ఆయన చెప్పారు.

సన్యాల్ హత్యానంతరం వెంటనే అక్కడికి వచ్చిన పోలీసు దళం అతనిని అస్పత్రికొని వెళ్ళగా సన్యాల్ చనిపోయినట్లు డాక్టర్లు ప్రకటించారని తదనాత శవపరీక్షకు పంపారని ఆయన తెలియజేశారు

ఈ హత్యోదంతం తెలిసిన వెంటనే కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. సి. సేన్, అనేక మంది సన్యాల్ మిత్రులూ ఆయన ఇంటికి వెళ్ళి చూచారు.

సన్యాల్ గౌరవార్థం న్యాయ మంత్రిత్వశాఖ కార్యాలయాలన్నీనేడు మూసివేయబడ్డాయి.

హత్య జరిగిన తీరు

సన్యాల్ సేవకులు పోలీసువారికి చెప్పిన కథనం ప్రకారం హంతకులు ఇంటిలో ప్రవేశించగా కుక్కలు మొరిగాయి. ఈ అలికిడికి ఆయన వరండాలో నిద్రపోతున్న సన్యాల్ సేవకుడు దిలీప్ నిద్ర మేల్కొన్నాడు. గదిలో టార్చిలైట్ సహాయంతో ఉన్న నలుగురు హంతకులను చూశాడు. వారిలో ఇద్దరు డబ్బు పెట్టి ఉన్న అలమరా ముందు నిలబడి వుండడం, మరో ఇద్దరు సన్యాల్‌ను పక్కమీద నుండి లేవనీయకుండా నొక్కుతూ వుండడంచూశాడు. సహాయం కోసం కేకలు వేస్తూ ఇతర సేవకులనుకూడా పిలుచుకొనిరావడానికి వారిక్వార్టర్సు వద్దకు పరుగెత్తాడు. వాడుగూడా వచ్చి కేకలు వేయడం తోనే పక్క బంగళాలో నివసిస్తున్న లోక్‌సభ స్పీకరు హుకుమ్‌సింగ్ కావలా కానిస్టేబుల్ అక్కడికి పరుగెత్తుకొనివచ్చాడు

సేవకులతోసహా కానిస్టేబుల్ సన్యాల్ గదిలోకి వెళ్లాడు. అక్కడ హంతకులవలేమీ కనిపించలేదు. సన్యాల్ మాత్రం మంచంమీద స్పృహతప్పి పడిపోయి ఉన్నాడు.

ఈ విషయాన్ని కానిస్టేబుల్ పోలీస్ స్టేషనకు, పోలీసు కంట్రోల్ రూముకు తెలియచేశాడు పోలీసులు వచ్చి వెంటనే సన్యాల్‌ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లడం తోనే అక్కడ డాక్టర్లు సన్యాల్ మరణించినట్లు ప్రకటించారు.

సేవకుని అరెస్టు, దర్యాప్తు

సన్యాల్ హత్య సందర్భంలో ఇంతవరకూ ఆయన సేవకుణ్ణి ఒకరిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు.

కేసు దర్యాప్తులో సహకరించడానికి కలకత్తానుండి ప్రవీణులను, డిటెక్టివులను పిలిపించినట్లు పోలీసులు చెప్పారు.

ఇన్‌స్పెక్టరు జనరల్ టి పి జెనర్జీతోసహా ఢిల్లీలోని ఉన్నత పోలీసు అధికార్లందరూ ఈ హత్యోదంతం దర్యాప్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

మంత్రుల అవినీతికి సంబంధించిన పత్రాలు సన్యాల్‌వద్ద ఉన్నాయా ?

శ్రీ యస్. యం. జెనర్జీ (ఇండి) నేడు లోక్‌సభలో మాట్లాడుతూ కొన్ని రోజులక్రితం పేర్లలో ఓరిస్సా ముఖ్యమంత్రితోసహా ఇతర మంత్రులపై వచ్చిన ఆరోపణలన్నింటినీ దర్యాప్తు చేయడానికి ఒక కమిషన్ నియామకానికి ఒక ప్రభుత్వ ఉన్నతన్యాయసలహాదారు (సన్యాల్) గట్టిగా పట్టుబట్టి ఉన్నాడనే వార్త వచ్చింది ఒరిస్సా మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందిందా లేక దీనికి సంబంధించిన పత్రాలన్నీ సన్యాల్ వద్దనే ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు

హోంమంత్రి నందా: ఈ విషయాన్ని ప్రభుత్వం సొలిసిటర్ జనరల్ (సన్యాల్)కు నివేదించింది. దీనిపై ఆయన అభిప్రాయం ప్రభుత్వానికి అందింది

శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌదరి కొంతమంది అతి నమ్మదగిన ఉన్నత వ్యక్తుల అవినీతి ఆరోపణల గురించి" దర్యాప్తు జరుపుతున్న దృష్ట్యా సొలిసిటర్ జనరల్ (సన్యాల్)ఇంటికి, ఆయనకు సంబంధించిన వ్యక్తుల రక్షణకు ముందు జాగ్రత్త లేవైనా తీసుకున్నారా?

నందా: ఒరిస్సామంత్రులపైవచ్చిన అవినీతి ఆరోపణలు అసాధారణమైనవేమీగావు. అనేక సందర్భాలలో ఇలాంటి విషయాలను సొలిసిటర్ జనరల్‌కు వివేదించి ఆయన అభిప్రాయాలను కోరడం జరుగుతుంది.

ఇది అసాధారణ విషయమేమీగాదు.

మరో ప్రశ్నకు శ్రీ నందా జవాబు చెబుతూ ఒరిస్సా మంత్రుల అవినీతి గురించిన విషయాలలో 8, 10 రోజుల క్రితమే సొలిసిటర్ జనరల్ అభిప్రాయం ప్రభుత్వానికి అందిందన్నారు.

స్పీకరు: సమర్థుడైన న్యాయవాది, ఉత్తమ పౌరుడు గొప్పదేశభక్తుడూ ఐన సన్యాల్ దారుణంగా హత్యగావింపబడటంవారాదుఃఖకారణం. ఆయన కటుంబానికి మన సానుభూతిని అందజేయవలసిందిగా హోంమంత్రినికోరుతున్నాను

ఈ హత్య మనఅందరికీ ఒక హెచ్చరిక. ముందుముందు ఇలాంటి దుస్సంఘటనలు జరగకుండాప్రభుత్వంయు దుజాగ్రత్తతీసుకోవాలి.

ఈ హత్యవిషయం నాకు అర్ధరాత్రే తెలిసింది హంతకులు అప్పటికే పారారైనారని తెలిసినందున ఆసమయంలో ఏమీ చేయలేక పోయాం.

సన్యాల్‌గృహం ఉన్న ప్రాంతంలో ఇలాంటి దుస్సాహసకృత్యం ఎందుకంటే ప్రధాన మంత్రి నివాసం కూడా దానికి దావునేవుంది. అక్కడ రాత్రింబవళ్లూ బందోబస్తు చాలా ఎక్కువగా వుంటుంది ఇలాంటి ప్రదేశంలో ఇలాంటి ఘోర హత్య జరిగడం అంటే అక్కడ నివసిస్తున్న వారి రక్షణకు ప్రభుత్వం యింకా ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి లేకుంటే మన ప్రజలను మనం రక్షించుకుంటామన్న హామీ వుండదు.

హోంమంత్రి: రక్షణ పరిస్థితులను అధికం చేసేందుకు తగినఅన్నిచర్యలూ తీసుకుంటామని హామీ యిస్తున్నాను.

సన్యాల్ హత్యావిషయమై కేంద్రమంత్రి

(మిగతా 6 వ పేజీలో)

ఢిల్లీ ప్రాంతంలో రక్షణ ఏర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

న్యూఢిల్లీ ప్రాంతంలో రక్షణ ఏర్పాట్లను ఎక్కువచేసే విషయమై తీసుకోదగు చర్యలను పరిశీలించే నిమిత్తం కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన నేటి సాయంత్రం యిక్కడ ఒక ఉన్నత స్థాయి సమావేశం జరిగింది.

ఢిల్లీ పీస్ కమీషనరు, ఉన్నత పోలీసు అధికార్లు ఈ సమావేశానికి హాజరైనారు. ప్రధానమంత్రి తదితర ముఖ్యులందరూ నివసిస్తున్న ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రక్షణ ఏర్పాట్లగురించి ఈ సమావేశంలో వివరంగా చర్చించారు.

రాజావార్త

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

శ్రీలంకలో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

భారత-రష్యా సైనిక బలాలమధ్య స్నేహం

బలపడుతున్నందుకు సోవియట్ ప్రజ ఎంతో హర్షిస్తున్నదని మార్షల్ మాలినోవస్కీ ప్రసంగం

మాస్కో, సెప్టెంబరు 9

భారత-సోవియట్ సైనిక బలాలమధ్య స్నేహ సంబంధాలు బలపడుతున్నందుకు విస్తరించుతున్నందుకు సోవియట్ ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారని నేడిక్కడ భారత రక్షణమంత్రి శ్రీ చవాన్ యిచ్చిన విందులో సోవియట్ రక్షణ మంత్రి శ్రీ మాలినోవస్కీ అన్నారు.

భారత రక్షణ శాఖామంత్రి 8 రోజులపాటు సోవియట్ లోని వివిధ ప్రాంతాలు సందర్శించిన పిమ్మట క్రిమియానుండి నేడిక్కడకు విమానంపై తిరిగి వచ్చారు.

సోవియట్ రక్షణ శాఖామంత్రి శ్రీ మాలినోవస్కీకి, సోవియట్ రక్షణశాఖ ఉన్నతోద్యోగులకు విందుచేశారు. భారత సైనిక ప్రతినిధివర్గానికి సోవియట్ చాలా స్నేహపూర్వకమైన ఆప్యాయతతో కూడిన స్వాగతం లభించిందని శ్రీ చవాన్ ఈ విందు సందర్భంలో అన్నారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధికీ, భారతరక్షణను పటిష్టవంతం మొనరించడానికి చేస్తున్న సహాయానికి భారతప్రజలు సోవియట్‌ను అభినందించుతున్నారని శ్రీ చవాన్ చెప్పిన విషయాన్ని టాస్ వార్తాసంస్థ ప్రసారంచేసింది.

ప్రధాని క్రుశ్చేవ్‌తో తమ సమావేశంవల్ల భారత మంత్రి యితర ప్రతినిధులు ఎంతో సంతృప్తి వెల్లడించారు. భారత సోవియట్ ప్రధానులు శ్రీ॥ శ్రీ॥ నెహ్రూ, ప్రధాని

(మిగతా 2 వ పేజీలో)

కైరాన్‌తో పరీక్షకు అయిన వ్యక్తులు

త్వరలో చర్చలకు ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

దాస్ కమిషన్ వివేదికలో పేర్కొనబడిన వారిపై తీసుకోవలసిన "తదనంతర చర్యలు" విషయమై పరిశీలించడానికి నియమించబడిన ప్రత్యేకాధికారి సెప్టెంబరు 15 న ప్రభుత్వానికి తన వివేదికను సమర్పిస్తారు.

ఈ వివేదిక ఆధారంపై ప్రభుత్వం పిరిసైడింగ్ ఆఫీసర్లు విచారణలు జరిపించడం, కోర్టులో కేసులు దాఖలు చేయడం మొదలగు చర్యలు తీసుకొంటుంది.

లోక్‌సభలో అనేకమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ హోం సహాయ మంత్రి శ్రీ హాతీ ఈ విషయం వెల్లడించారు.

దాస్‌కమిషన్ వివేదికలో పేర్కొనబడ్డవంటూ మాజీ ముఖ్యమంత్రి కైరాన్, ఆయన బంధువులు ఇతర అనధికారులు, అనధికారులు మాత్రమేకాక, అందులో పేర్కొనబడని ఇతరులపై కూడా చర్యలు తీసుకొంటామని శ్రీ హాతీ చెప్పారు.

కైరాన్ అక్రమంగా ఆర్జించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందా అని శ్రీ కామత్ అడిగిన ప్రశ్నకు శ్రీ హాతీ సమాధానమివ్వలేదు.

సంతానం కమిటీ వివేదిక సూచించినట్లు, అక్రమార్జనకు, అన్యాయాలకు పాల్పడ్డవారిని రాజకీయ రంగంనుండి బహిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా అన్న ప్రశ్నకు శ్రీ నందా జోక్యం కలిగించుకొని ప్రభుత్వం నిరంతరంగా పరిశీలించుకొంటోందనీ, పద్దు ఎలావుంటే అలా వ్యవహరిస్తామనీ అన్నారు.

వాతావరణంలో అణ్వాస్త్ర పరీక్షల పునః ప్రారంభానికి అమెరికా ఉబలాటం

వాషింగ్టన్, సెప్టెంబరు 8

వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధించిన మాస్కో ఒప్పందాన్ని అతిక్రమిస్తూ అమెరికా అణ్వస్త్ర పరీక్షల పునః ప్రారంభానికి తన స్తోమతను పరీక్షించుకో బోతోంది.

మధ్య పసిఫిక్ సముద్రంలోని జాన్‌స్టన్ దీవి సమీపంలో అక్టోబరు 15 వ ప్రారంభించి ఈ అణ్వస్త్ర పరీక్షలు నవంబరు మొదటి వారంలో ముగుస్తాయని అమెరికా అణుశక్తి సంఘం, అమెరికా సైనికశాఖ కార్యాలయం నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

రామగుండం వద్ద విద్యుచ్ఛక్తి కేంద్రానికి అనుమతి:

రాజ్యసభలో డా॥ కె.ఎల్.రావు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండంవద్ద 200 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నిర్మించాలని డా॥ భర్గ్ సేన ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం ఆమోదించిందని కేంద్రవిద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె. ఎల్ రావు నేడురాజ్యసభలో వెల్లడించారు శ్రీ ఎన్ రామిరెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిస్తూమంత్రి ఈవిషయాన్ని తెలిపారు

జపాన్‌పై రష్యా విమర్శ

మాస్కో, సెప్టెంబరు 9

ఉత్తర వియత్నాంపై దురాక్రమణదర్యాప్తు సాగించేందుకు అమెరికా జపాన్ భూభాగాలను ఉపయోగించిందని ఆరోపిస్తూ జపాన్‌కు సోవియట్ ప్రభుత్వం తెలియచేసిందని సోవియట్ వార్తాసంస్థ నేటిరాత్రి వెల్లడించింది.

టోకిన్ జలసంధిలో పరిస్థితి విషమించడానికి, దురాక్రమణదారులు రెచ్చగొట్టే దర్యాప్తు ప్రారంభించడానికిజపాన్‌కూడాదాధ్యతవహించవలసి వుంటుందని సోవియట్ జపాన్‌కు పంపిన నిరసన పత్రంలో తెలియబడివుంది.

విదేశీయుల దురాక్రమణ సమకాల పరిణామగా ఆయుధ పోటాటాలలోనికి జపాన్ ఈడ్చబడిందని స్పష్టమౌతున్నది, భవిష్యత్తులో విదేశీయ దురాక్రమణ దారులు జపాన్ భూభాగాలను దురాక్రమణ ప్రయోజనాలకు ఉపయోగించేయకుండా, అపాయకరమైన దుర్ఘటనలు ఇకముందు జరగకుండా జపాన్ ప్రభుత్వం వ్యవహరించవలదనే అభిప్రాయాన్ని సోవియట్ ప్రభుత్వం తన ప్రకటనలో వ్యక్తం చేసింది.

మహాత్మా గాంధి శతజయంతి కార్యక్రమం

1969 వ సంవత్సరంలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9

మహాత్మాగాంధి శత జయంత్యుత్సవాలను విస్తృత ప్రాతిపదికపైన సమన్వయించి జరుపడానికి గాంధీ స్మారకనిధి దర్శకకర్తలు ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రజలలో స్వయం సహాయం, ఆత్మవిశ్వాసం, ఆత్మాశ్రయాలకు ప్రజలను ఉత్సాహ పరిచే కార్యక్రమంగా ఇది ఉండగలదు

ఈ కార్యక్రమం దీర్ఘకాల, స్వల్పకాల భాగాలుగా విభజింప బడింది.

స్వల్పకాల కార్యక్రమాలు 1969 అక్టోబరు నుండి 1970 జనవరి 30 వ తేదీవరకు పరిమితం చేయబడినాయి.

దీర్ఘకాల కార్యక్రమం 1964 అక్టోబరు నుండి 1970 జనవరి వరకు సాగుతుంది.

ప్రదర్శనలు, ఉత్సవాల కార్యక్రమం స్వల్పకాల సమయంలో ఉంటుంది. ఇందులో సభలు-సమావేశాలు, గోష్ఠులు, నిర్మాణకార్యక్రమం వీటితోబాటు గాంధీజీ సిద్ధాంతాలలో వివిధ దళంను తెలిపే ప్రదర్శనం ఢిల్లీలో ఏర్పాటు చేయబడుతుంది. ఇదే సందర్భంలో కస్తూరిబాయి జయంతి కూడా జరుపుకొంటారు.

మా అన్నగారైన
మేకల లక్ష్మయ్యగారు
2-9 1964 తేదీ మధ్యాహ్నం గం. 3 30 సి. లకు స్వర్గస్థులైనారు. గాన పెద్దకర్మ 10, 11 రోజులు అనగా 11-9-64 12-9-64 తేదీలలో విజయవాడ, లబ్బీపేట బృందావన కాలనీలో మా స్వగృహమందు జరుపబడును గాన తెలియపర్చడమైనది
ది. 11-9-64 నదవరోజు సూత్ర విసర్జన జరుపబడును.
ఇట్లు,
మేకల సుబ్బారావు
విజయవాడ 2-9-1964.
ప్రెసిడెంటు, మొవ్వ పంచాయతీసమితి

రమ్యమైన 2 వ వారం

దేవర్ ఫిలింస్ వారి
ఇంటిదొంగ (తెలుగు)
దర్శకత్వం: M A తిరుముగం
విజయ రిలీజ్ విజయ పబ్లిసిటీస్

పనామా
సంతృప్తి నీయడమే
తిరిగి కలుసుకోరూ

▶ మేలైన వర్జీనియా పొగాకులు
▶ సరియైన పాళ్ళలో సమ్మేళనము
▶ సంపూర్ణ తాజాతో
ప్రత్యేకతతో తయారు.
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 632 74 Kurcha Advtg.

విశాలాంధ్ర

కేరళ గుణపాఠం

అవినీతికి, అక్రమ పక్షపాతానికి, అసమర్థతకు అలవాలమైన కేరళ కాంగ్రెసు మంత్రివర్గం, రాజీనామా ఇచ్చింది 23 నెలల దుష్పరిపాలన అనంతరం కాంగ్రెసు ముఖ్యమంత్రి శంకర్ పదవీచ్యుతుడయ్యాడు కాంగ్రెసుపార్టీకి చెందిన 15 మంది శాసనసభ్యులు పాటిల్ మంత్రాంగానికి లోనుగాక, దృఢంగా నిలబడి, కాంగ్రెసు మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఓటు చేయటంతో ఈ పరిణామం సాధ్యమైంది.

అంతా సవ్యంగా సాగినా, వచ్చే ఫిబ్రవరిలో, అనగా మరో ఆరునెలల్లో కేరళలో సాధారణ ఎన్నికలు జరగవలసి ఉంది ప్రస్తుత పరిణామాల ఫలితంగా అవినీతికి పేరుపడ్డ కాంగ్రెసు మంత్రివర్గం ఎన్నికల సమయంలో అధికారంలో ఉండే ప్రమాదం తొలగిపోయింది.

1962 సెప్టెంబరు 26 న అంతకుముందున్న ముఖ్యమంత్రి పట్టంథానుపిళ్లేను గవర్నర్ పదవికి పంపి కేంద్ర కాంగ్రెసు నాయకత్వం శంకర్‌కు కేరళ ముఖ్యమంత్రి పట్టం కట్టింది.

కాని అనాటినుండి శంకర్ మంత్రివర్గం అనేక గండాలు ఎదుర్కొంటూనే ఉన్నది.

1962 అక్టోబరు 11 న మొట్టమొదటిసారిగా శంకర్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించబడ్డది. కాని 29.78 ఓట్లతో ఆ తీర్మానం నాడు ఓడిపోయింది.

1963 సెప్టెంబరున మరో అవిశ్వాస తీర్మానం శంకర్ మంత్రివర్గంపై ప్రతిపాదించబడ్డది ఆ తీర్మానంకూడా 45-65 ఓట్లతో ఓడిపోయింది.

చివరకు శంకర్ మంత్రివర్గం, సాగిస్తున్న దుష్పరిపాలన పరాకాష్ఠకు రావటంతో, కాంగ్రెసుపార్టీ నుండి 15 మంది ప్రతిపక్షాలతో ఓటుచేసే స్థితి ఏర్పడ్డది. 1964 సెప్టెంబరు 8 వ తేదీన శంకర్ మంత్రివర్గంపై సంయుక్త సోషలిస్టు పార్టీచే ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానం 73-50 ఓట్లతో నెగ్గింది

ఈ రెండేండ్ల పరిపాలనలో శంకర్ మంత్రివర్గంపై వ్యతిరేకత ఇంతగా పెరగటానికి రెండు ముఖ్య కారణాలున్నాయి.

అవినీతికి, బంధుప్రీతికి శంకర్ మంత్రివర్గం పెట్టింది పేరుకావటం మొదటి కారణం.

ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేక, ఆహారసమస్యను పరిష్కరించలేక కేరళ అభివృద్ధికి ఏ ఒక్కచర్యా తీసుకోలేక విఫలంకావటం రెండో కారణం.

ముఖ్యమంత్రి పదవి నిస్వీకరించిన మీదట శంకర్ భార్యపేర 99 సంవత్సరాల దీర్ఘకాల కౌలుకు సుమారు నూరుఎకరాల భూమిదానికి పట్టాఏర్పర్చడి ఇంకా ఎంతో ఆస్తి శంకర్ కుటుంబీకులు సంపాదించారు

ప్రభుత్వ నిత్య వ్యవహారాలలో మంత్రుల జోక్యం, అందులోనూ ముఖ్యమంత్రి జోక్యం విపరీతమైంది.

తన మాట ప్రకారం నడుచుకోలేదనే కారణంతో, ముఖ్యమంత్రి శంకర్, రాష్ట్ర ఇన్‌స్పెక్టరు జనరల్‌ను అకస్మాత్తుగా రాష్ట్రం వెలుపలికి బదిలీ చేశాడనే ఆరోపణ చేయబడ్డది 9 లక్షల పన్ను బకాయిపడ్డ ఒక పెద్ద వ్యాపారస్తుడు, తన పన్ను బకాయిని దగాపడు 75 వేలు చొప్పున చెల్లించాలని ప్రభుత్వాజ్ఞనిర్ణయించగా మంత్రులు కొందరు జోక్యం కల్పించుకొని ఆ వాయిదా మొత్తాన్ని 25 వేలకు తగ్గించినట్లు వెల్లడైంది

ఇలాంటివే అసంఖ్యాకమైన ఆరోపణలు మంత్రివర్గంపై చేయబడ్డాయి వాటిపై బహిరంగ విచారణకు సిద్ధంగా ఉన్నట్లు ఆరోపణలు చేసినవారు ప్రకటించారు. కాని మంత్రివర్గం అందుకు సిద్ధపడలేదు

ఆహారధాన్యాలలో కేరళ ఎల్లప్పుడూ తరుగురాష్ట్రమే, ఈ రెండేండ్ల కాలంలో, ఆహార పరిస్థితి మరింత విషమించింది అనునిత్యమూ 'మాకు బియ్యందిగుమతిచేయాలని' కేంద్రాన్ని అభ్యర్థించటం, బియ్యం ధరలను మరింతగా పెంచటము తప్ప కేరళ ప్రజలకు చౌకగా తిండిగింజలను సప్లయిచేసే బాధ్యతను రాష్ట్రమంత్రివర్గం స్వీకరించనే లేదు

మంత్రి వర్గానికి వ్యతిరేకంగా ఓటు చేసిన 15 మంది కాంగ్రెసు తిరుగుబాటు దారులకు ముస్లింలీగు మద్దతు, కులసంస్థల నాయకులైన మన్నాత్ పద్మనాభన్, ఫాదర్ వడక్కన్‌ల తోడ్పాటున్న విషయం నువిదితం.

అయిదేండ్లక్రితంకేరళలోకమ్యూనిస్టు మంత్రివర్గాన్ని పడగొట్టటానికి కాంగ్రెసుపార్టీ, ఏ మితవాద అభివృద్ధి నిరోధకశక్తుల సాయాన్ని తీసుకున్నదో ఈనాడు తిరిగి అదే మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు కాంగ్రెసుపార్టీని వ్యతిరేకించటంతో శంకర్ మంత్రివర్గం పతనమైంది

ప్రజాతంత్ర సంస్కరణల అమలుకై చిత్తశుద్ధితో పనిచేసిన కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని పడగొట్టేందుకు ముస్లింలీగ్ తదితర అభివృద్ధినిరోధక కులమత శక్తులతో చేతులుకలిపిన దుష్పలితాన్ని, రెండేండ్ల తర్వాత నేడు కాంగ్రెసుపార్టీ అనుభవించింది. ఈ గుణపాఠాన్ని కాంగ్రెసువాదులు గ్రహించగలుగుతారా?

ఏనాడూ సుస్థిర ప్రభుత్వం ఏర్పడక పోవడటం, రెండు లేక మూడేండ్లకు మించి ఏ ప్రభుత్వమూ పరిపాలించలేకపోవటం కేరళ రాజకీయాలలో ఒక ప్రత్యేకతగా వుంది.

కనుక ప్రజలకు తిండి, బట్ట, తదితర సౌకర్యాలను కలిగించే కనీస కార్యక్రమ ప్రాతిపదికతోనూ, ప్రభుత్వయంత్రాంగంలో అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించే దృఢదీక్షతోనూ, అభ్యుదయలక్ష్యాలు కలిగిన వివిధ పార్టీల, గ్రూపులతో కూడిన మంత్రివర్గం ఏర్పడాలని కేరళప్రజలు వాంఛించటం సహజం కుల, మత సంస్థలతో ఎట్టి పొత్తూ లేకుండా ప్రజల క్షేమంధృష్ట్యా ప్రణాళికలను అమలు జరపటం యీ ప్రభుత్వం లక్ష్యంగా ఉండాలి

కేరళ శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ అచ్యుతమీనన్, ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో ఇదే భావాలను వ్యక్తంచేస్తూ ఇలా అన్నారు.

"కొన్ని రాజకీయ పార్టీలకు, గ్రూపులకు మాత్రమే పరిమితమైన 'కోయలిషన్'గా కాక, ఒక విశాలమైన ఐక్యసంఘటన రూపొందాలి ఏపార్టీకి, గ్రూపుకుచెందకుండావిడిగా ఉంటున్న ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయవాదులురాష్ట్రంలో వందల సంఖ్యలోఉన్నారు ఈసంఘటనలో ఏ ఒక్క పార్టీకిగాని, గ్రూపుకుగాని ఆదనపుబలం ఉండజాలదు...సమిష్టి చర్చల ద్వారా కనీస కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది."

ఇట్టి విశాల ఐక్యసంఘటన నిర్మాణానికి కేరళలోని ప్రజాతంత్ర వాదులంతా కృషిచేసి, జయప్రదమైనట్లయితే, కేరళలో సుస్థిరమైన ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడగల అవకాశం ఉంది.

అబ్దుల్ గఫార్ ఖాన్ లండన్ ప్రయాణం

కాబూల్, సెప్టెంబరు 9

సరిహద్దు గాంధీగా ప్రఖ్యాతి చెందిన ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ వైద్యం నిమిత్తం నేటి ఉదయం ఇక్కడ నుండి బయలుదేరి లండన్ వెళ్ళారు.

75 సంవత్సరాల వయసుగల శ్రీ ఖాన్ కీళ్ళవాతం వ్యాధి వల్ల బాధపడుతున్నారు

భారత పాకిస్తాన్‌లో స్వాతంత్ర్యం పొందిన తరువాత శ్రీ ఖాన్ విదేశాలకు వెళ్ళటం ఇదే ప్రథమ పర్యాయం.

శ్రీ ఖాన్ ప్రస్తుతం పాకిస్తాన్‌లో నామమాత్ర పార్టీ అయిన అవామీ పార్టీకి నాయకత్వం వహిస్తూ ఉన్నారు. అనేక ఏండ్లుగా నిర్బంధంలో ఉన్న శ్రీ ఖాన్‌ను ఈ మధ్యనే పాక్ ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ గృహ నిర్బంధంలో వుంచిన విషయం పాఠకులకు విదితమే

పెషావర్ నుండి నిన్న యిక్కడికి వచ్చిన శ్రీ ఖాన్ ఇక్కడ మాట్లాడుతూ తాను ఎంత కాలం లండన్‌లో వుండేదీ చెప్పలేనని ఎక్కడ వైద్యం చేయించుకొనేదీ కూడా ఖచ్చితంగా తెలియజేయలేనని అన్నారు.

పశ్చిమో త్తర ప్రాంత రాష్ట్రంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన మంత్రివరంలోవున్న కిషోర్ ఖాజీఅతోల్లా సోదరుడు డా॥ మోతా ఉల్లాను లండన్‌లో కలుసుకొనడమే తన తక్షణ కార్యక్రమమని శ్రీ ఖాన్ చెప్పారు.

పోర్టుసయ్యదుకు 8 వేల టన్నుల గోధుమలతో వస్తున్న అమెరికావోడ 'యాక్సు' బొందాయి రేవుకుఅనుకుచేర్చాలని బక్కఅరబ్ రిపబ్లిక్ ఆదేశించింది.

బ్యాంకుల, ధాన్యవ్యాపారాల జాతీయకరణ. రైతుల అప్పులపైమారుమోరియం

సోషలిస్టు కాంగ్రెసువాదుల సదస్సు ఆమోదించినకార్యక్రమంలోనిముఖ్యాంశాలు

ఈ నెల 6, 7 తేదీలలో ఢిల్లీలో సుమారు 850 మంది ఉత్తర భారత సోషలిస్టు కాంగ్రెసువాదులు హాజరైన సదస్సులో చర్చించిన 14 అంశాల కార్యక్రమ ప్రణాళికలోని ముఖ్యభాగాన్ని ఇక్కడ ప్రకటిస్తూన్నాము సుమారు సంవత్సరం క్రితం భారత కమ్యూనిస్టుపార్టీ భారత జాతిముందు వుంచిన ముఖ్యమైన రాజకీయ నినాదాలైన "బ్యాంకులను జాతీయంచేయాలి", "ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలి" వంటివి సోషలిస్టు కాంగ్రెసువాదులు ఆమోదించిన కార్యక్రమంలో వుండడం గమనార్హం-(సం)

"ఎనిమిది నెలల క్రితం భువనేశ్వర్ మహాసభ జరిగింది. భువనేశ్వర్ నిర్ణయాలను అమలు జరిపే నిర్దిష్ట చర్యలకోసం దేశంలో సర్వత్రా ప్రజలు వేయికళ్ళతో యెదురు చూస్తున్నారు కాని ఇంతవరకు చెప్పుకోతగిన కృషి ఏ మాత్రం జరగలేదు. అద్యతన భవిలో నిర్ణయాత్మకమైన చర్యలు అమలు జరుపుతారన్న ఆశ కూడా గోదరింపబడలేదు. పైగా అధికార పదవులలోవున్న పెద్దలు కొందరు చేస్తున్న ప్రకటనలనుచూస్తుంటే, అసలు వారు కాంగ్రెసు ఆమోదించిన కార్య విధానాలను చిత్తశుద్ధితో అంగీకరించారా అన్న అనుమానం కలుగుతున్నది.

"ఇటం చెప్పాలంటే కాంగ్రెసు ఆమోదించిన కార్యక్రమాలను అమలు జరపడంలో కన్పించేజాప్యతనడకకు కారణం సోషలిస్టులక్ష్యం విషయంలో, సోషలిస్టు కార్యవిధానాల విషయంలో భిన్నాభిప్రాయాలు వుండటం తప్ప మరొకటికాదు. సోషలిజంలో విశ్వాసం లేని వారు, కాంగ్రెసు ఆమోదించిన సోషలిస్టు విధానాలను నామమాత్రంగా అంగీకరించిన వారు మన సంస్థలో వున్నారన్న సంగతి జగద్విదితం. మనలను వీడిపోయినమన నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయాలతో గాని, ఆయన విధానాలతోగాని వారు ఎన్నడూ ఏకీభవించలేదు. ఆయనకు గల అపారమైన పలుకుబడి ప్రభావాలను చూపి మాత్రమే వారు కాంగ్రెసు విధానాలకు తల వూపారు.

"ఇంకెంతమాత్రం ఆలస్యం కూడదు"

"ఒక్క సోషలిజం మాత్రమే ఈ నాడు మనలను కష్టాలనుంచి గట్టెక్కించగలదు మనం సోషలిస్టు సంఘాన్ని సక్రమంగా అనుసరించక పోవడం వల్లనే, మనకు యిన్ని కష్టాలు ఎదురౌతున్నాయి; పరిస్థితి ఇంత అధ్వాన్నంగా తయారైంది. భారత దేశంలో పరిస్థితి యిలా విషమించి పోతూవుంటే, విజాయితి, చిత్తబుద్ధిగల కాంగ్రెసువాదులు ఎత్తుగా శేవలం కళ్ళప్పగించి చూస్తూ తమకేమి పట్టనట్టు చేతులు ముడుచుకొని, కూర్చోలాలరు.

"భువనేశ్వర్ మహాసభలో నిర్ణయించిన విధంగా మనదేశ పరిస్థితులకు, సంప్రదాయాలకు తగిన విధంగా వెంటనే సమస్యలను స్పష్టీకరించి, సోషలిస్టు కార్యక్రమాన్ని నిర్వచించాలని మనం కాంగ్రెసు ప్రభుత్వాన్ని, కాంగ్రెసు సంస్థను హెచ్చరించవలసిన తరుణం ఆసన్నమైంది. మనకు తాత్కాలికంగా భోజనాదులను సమకూర్చే కార్యక్రమంగా మాత్రమే మనం సోషలిజాన్ని పరిగణించరాదని, సోషలిజం మన జీవన విధానం కావాలని ఈ సదస్సు ఈ సందర్భంలో స్పష్టం చేయదలుచుకొంది. అరిన, సహజీవన విధానాలపట్ల విశ్వాసం వుంది కై దేశిక శాంతి విధానాన్ని మనం అనుసరించగలమని మరింత గట్టిగావునరుద్ఘాటించి, దూరదృష్టితోను, సంకల్ప బలంతోను దానిని అమలుజరపాలి. ఆ విధంగా అంతర్జాతీయ రంగంలో మనజాతికి జవహర్‌లాల్ నెహ్రూ సంపాదించిపెట్టిన ఉన్నతస్థానాన్ని కాంతి, స్వాతంత్ర్య పరిరక్షకులు అన్న పేరును నిలబెట్టుకోవాలి.

చైనా, పాకిస్తాన్‌లు తెచ్చిపెడుతున్న ప్రమాదాలను ఎదుర్కొంటూ, మన ప్రజల నైతిక స్థాయిని ఉన్నత స్థితిలో వుంచుతూ దుర్భేద్యమైన అంతరంగ శ్రేణినిర్మించాలంటే అందుకు సోషలిస్టు కార్యక్రమాలను అనుసరిస్తూ, సమాన సంపత్తి పద్ధతిని ప్రవేశపెట్టడ మొక్కటే మార్గ మన్న సంగతి ఈ సందర్భంలో వక్కాణించడం, గుర్తుంచుకొనటం అవసరం బహుకొద్దిమంది వక్కాణత్తులతోను, ఎత్తులతోను అపారమైన అభివృద్ధి నిధులను తుక్కుచేసుకోకుండా ఆ విధంగా మార్చమే అరికట్టగలం.

ఆర్థిక విధానంలో తేవలసిన మార్పులు

ఆర్థిక రంగంలో మనం అభివృద్ధి సాధించాలంటే మొదట మన ద్రవ్య విధానంలో మార్పు తీసుకురావాలి చిన్న చిన్న ఉత్పత్తిదారులకు ఆర్థిక వనరులు తగినంతగా చేకూర్చుట, ప్రయివేట్ బ్యాంకులను సమాజపరం చేయుట అత్యవసరం.

యారై ఎకరాలు, అంతకు పైబడిన భూకామందులను మినహాయించి మిగతా రైతులందరిపై గల గ్రామీణ రుణభారాన్ని రూపుమాపడానికి మారిమోరియమను కాంగ్రెసు ప్రకటించాలని కాంగ్రెసు తన సోషలిస్టు కార్యక్రమంలో ఈ అంశాన్ని చేర్చాలని ఈసదస్సు కోరుతున్నది, గ్రామీణ వడ్డీ వ్యాపారులకుంధ కొగిలినుంచి రైతాంగాన్ని విముక్తం చేయాలి, ప్రయివేట్ వడీ వ్యాపారులు రైతులకు అప్పులు పెట్టడానికి వీలు లేకుండా చట్టరీత్యా నిరోధించాలి. ప్రభుత్వ సంస్థలు, ప్రజల సహకార సంఘాలు కట్టుదిట్టమైన పద్ధతిద్వారా రైతులకు, చినచిన్న పరిశ్రమదారులకు అవసరమైన అప్పు లన్నిటిని విధిగా యిచ్చే ఏర్పాటు చేయాలి. ముఖ్యమైనకాయ ధాన్యాల ధరలను, యితర పరకుల ధరలను విదేశీ ప్రవేశాల అభివృద్ధి యం కోసం ఎదురు చూడకుండా తక్షణం నిర్ణయించాలి. ప్రభుత్వం తగిన ఏర్పాట్లను పూర్తిచేయగానే, అవసరమైన సమాచార సేకరణ పూర్తికాగానే, కంట్రోళ్ళతో కూడిన పూర్తి స్థాయిలో ఇష్టపనిచేయనారంభ పెట్టాలి.

ఆహారోత్పత్తి కార్యక్రమం సవలం కావాలంటే, వ్యవసాయ రంగంలో తక్షణం యాంత్రీకరణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం అత్యవసరం. అవసరమైతే, ఇందుకు బడ్జెటును సవరించడానికి, ప్రణాళికా కార్యక్రమాలను మార్చడానికి కూడా వెనుదీయరాదు పశుగణాన్ని పశుగణశక్తిని, పెంచి పోషించడం ప్రభుత్వపవిత్ర కర్తవ్యమైనమాదనిజమే ఐనా, ఈ నామన్న పశుగుణ శక్తి కొరత దృష్ట్యాసు మానవ శక్తిల, భూమి నిష్పత్తిలో ఈ నాడు కన్పిస్తున్న అననుకూల పరిస్థితి దృష్ట్యానుపిన్న ట్రాక్టర్ల ఉత్పత్తి కార్యక్రమాన్ని ఇంకెంత మాత్రం వాయిదా వేయడానికి వీలులేదు. ఈ ట్రాక్టర్లను ప్రభుత్వ సహకార సంస్థల ద్వారా నడుపు తుండాలి

వ్యావసాయక పరిశ్రమల ప్రాధాన్యం

మన గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయక పరిశ్రమలను త్వరితంగా స్థాపించడం అన్న అంశాన్ని మన సోషలిస్టు కార్యక్రమంలో చేర్చాలి ఈ గ్రామీణ పరిశ్రమలను స్థాపించడం ద్వారా, గ్రామాలలోని మిరిల్లాంటి యువకులంతా పట్టణాలకు తరలి వెళ్ళకుండా నివారించవచ్చు. తాము పుట్టి పెరిగిన ప్రాంతంలోనే అధునిక జీవిత సౌకర్యాలు - విద్యుత్శక్తి మంచి రోడ్లు, మంచి పాఠశాలలు లభిస్తుంటే వారు వాటితో సంతృప్తిచెందుతారు. ఈ చిన్నతరహా వ్యవసాయక పరిశ్రమలకు ప్రభుత్వం తగినంత రక్షణ కల్పించి నంతవరకు, నిరుద్యోగ సమస్యగాని, ఉత్పత్తి సమస్యగాని పరిష్కారం కాదని ఈ సదస్సు భావిస్తున్నది

ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమలను నిర్మించాలన్న మన కార్యక్రమం నిరాఘాటంగా, నిస్సందేహంగా కొనసాగ వలసిందే. కొన్ని బేసి మిల్లులు, అన్ని సంచార దారి మిల్లులు, జ్యూట్, ఔషధఉత్పత్తి పరిశ్రమలు వంటి ముఖ్యమైన వారకం వస్తువుల పరిశ్రమలను సమాజపరం చేయడమో లేక దాటిని ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థల పరంచేసి, ఆ సంస్థల ఆధ్వర్యంలో వాటిని నడపటమో చేయాలి. అంతేకాని, వాటిని ప్రస్తుతం వున్న విధంగా, ప్రయివేట్ కార్పొరేషన్ల ఆధీనంలో వుండడం తగదు.

"ప్రభుత్వపు చొరవతో ఒకవైపున పరిశ్రమలనునిర్మించి, ఉత్పత్తిని పెంచే కార్యక్రమాలన్ని నిరవధికంగా కొనసాగిస్తూనే అదే సమయంలో కేవలంఉత్పత్తినిపెంచే అంశాన్ని మాత్రమేకాక, వనిలో అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకొనేదిగా మన కార్యక్రమం వుండాలి.

ప్రభుత్వ వాణిజ్యం

"ప్రస్తుతం ఏర్పడిన వస్తు కొరత సమస్యను పరిష్కరించడానికి ఒకే మార్గం వుంది. ప్రభుత్వం సాహసించి ప్రయివేట్ టోకు వ్యాపారుల నుంచి టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలి. మన కార్యక్రమంలో ఉత్పత్తి పెంపుదలకు మనం ఎంత ప్రాముఖ్యం యిస్తున్నామో, అంతే ప్రాముఖ్యాన్ని పంపిణీ అంశానికికూడా యిచ్చినప్పుడే సమస్యను సక్రమంగా పరిష్కరించగలుగుతాము.

'మన సమాజంలో తల ఎత్తుతున్న గుత్తాధిపత్య ధోరణులను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. ప్రపంచంలోని ఇతర దేశాలలో ఉక్కు, నూనె, విద్యుత్శక్తి పరికరాలవంటి పరిశ్రమలతో అభివృద్ధి చెందిన పెద్ద పెద్ద కార్టెల్స్ వల్ల శాంతికి ఏ విధంగా ఘోర ప్రమాదం వాటిల్లిందో ప్రపంచానుభవం మనకు తెలుపుతున్నది. మన దేశ అవసరాల దృష్ట్యా ఈ గుత్తాధిపత్య ధోరణులన్నింటినీ రూపుమాపాలి. భవిష్యత్తులో ఇవి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకొన్న తర్వాతనే సరిపోదు ఇప్పటికే వున్న గుత్తాధిపత్య ధోరణులకు తగిన పరిమాణానికి శక్తి రిందడం ఎంతేని అవసరం. మన దేశంలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యాన్ని సోషలిజాన్ని నిర్మించడానికి, పత్రికా ప్రపంచంలోని గుత్తాధిపత్యాన్ని అరికట్టాలి ప్రయివేట్ పెట్టుబడిదారులెవ్వరూ పత్రికలను కిరిగిపుచడానికి వీలులేకుండా చేయాలి.

కాంగ్రెసు నిర్మాణం

మన సంస్థ ఒకప్పుడు ప్రజలలో క్రియాశీలంగా పనిచేస్తూ, వారి యిబ్బందులను తొలగిందడానికి పోరాడుతూ వారి సుఖ దుఃఖాలలో పాలు పంచుకొంటూ వుండేది. అందువల్లనే మన సంస్థకు అపారమైన జనవాన్వాలు చేకూరాయి నిజానికి సామ్రాజ్యవాదాన్ని దేశం నుంచి పారద్రోల గలము.

మన సంప్రదాయాలకు అనుగుణంగా కాంగ్రెసు వాదులు ఈనాడు ప్రజలమధ్య చొరవతో పాటుబడుతూ వారి సాధక బాధకాలను తీర్చుట తోపాటు ప్రణాళికలను అమలు జరిపే జాతీయ మహాకృషిలో ముందుండుతూ, ప్రజాసామాన్యాన్ని సమీకరించాలి.

కాని, ఈనాడు కాంగ్రెసుసంస్థ పరిస్థితి అందుకు అనుగుణంగాలేదు. గృహనిర్మాణాలతో అది చింపిన విస్తరిలాగా తయారైంది. మన సంస్థ మూలంలో ప్రజాస్వామ్యం అంతకంతకు అంతరించిపోతున్న సూచనలు కన్పిస్తున్నాయి దీనినిమానిసి. సామాన్య కార్యకర్తలుదిగ్భ్రాంతి చెందుతున్నారు. ఈమధ్య బెంగాల్ బీహారు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఆంధ్ర, యు. పి. లలోజరిగిన ఎన్నికలతీరునుబట్టిచూసినా భువనేశ్వర్ మహాసభలో కాంగ్రెసు కార్యవర్గానికి, పార్లమెంటరీ బోర్డుకుజరిగిన ఎన్నికల ధోరణిని బట్టి చూచినా, ప్రజాస్వామిక సూత్రాలకు ఒలోదకాలివ్వబడుతున్నట్లు స్పష్టమవుతున్నది. ఈ మధ్య బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు సమావేశంలో కాంగ్రెసు నిబంధనావళిలో నాలుగజాల సభ్యులకు గల కొన్ని హక్కులను తొలగిస్తూ చేసిన మార్పులువాంఛనీయమైనవేమీకావు.కాంగ్రెసు నిబంధనావళిలో చేసిన ఈ మార్పులువల్ల పరిస్థితి మరింత విషమిస్తుందని ఈసదస్సు భావిస్తున్నది. గ్రామీణ నియోజక వర్గాలలో విపరీతమైన డబ్బును కుమ్మరించగల కొద్దిమంది ధనాఢ్యులచేతుల్లోకి కాంగ్రెసు సంస్థను పోవడానికి మాత్రమే ఈ కొత్తపద్ధతి ఉపయోగపడుతుంది

కాంగ్రెసు సంస్థ నిర్వహణలోను, పనిపద్ధతిలోనుతీవ్రమైన మార్పులు తీసుకురావటంఎంతేని అవసరం. సిద్ధాంతరీత్యానుశీతమైన సంస్థగా సోషలిస్టు భారతావని నిర్మాణాన్ని వాంఛించే దేశభక్త భారతీయులకు ప్రాతినిధ్యం వహించే సేవాతత్పరతా సంస్థగా కాంగ్రెసును తయారు చేయడానికే మనం ప్రయత్నిందాలి. ప్రస్తుతం వున్న గ్రూపులను, వ్యక్తులచుట్టూ చేరే ముఠాలను నిర్మూలించి, వాటిస్థానే ఉమ్మడి విధానాలను ఆమోదించే ప్రాతిపదికపై ఐక్యతను ప్రవేశపెట్టినప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది.

ప్రధాని కృశ్చేవ్‌తో చావన్ సంభాషణలు

స్నేహపూర్వకంగాను ఫలవంతంగాను జరిగినట్లు వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 9

భారత రక్షణశాఖా మంత్రి శ్రీ వై. బి. చావన్ సైనికప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు నేడు సోవియటు ప్రధాని కృశ్చేవ్‌ను క్రెమ్లిన్ భవనంలో కలుసుకొని ఒక గంట 45 నిముషాలసేపు సంభాషణలు జరిపారు ఈ సంభాషణలు స్నేహపూర్వకం గాను, నిర్మొహమాటం గానూ ఫలప్రదంగాను జరిగినట్లు ఆ తరువాత భారతీయ వర్గాలవారు తెలియజేశారు. భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనడానికి సోవియట్ రష్యా తన స్నేహసహకారాలను కొనసాగిస్తుందని ప్రధాని కృశ్చేవ్ ఈ సందర్భంలో తెలియజేశారు.

ప్రధాని కృశ్చేవ్‌తోపాటు మార్షల్ మాలినోవస్కీ, భారత రాయబారి శ్రీ టి ఎన్ కౌల్‌కూడా ఉన్నారు మంత్రి శ్రీ చావన్‌తోపాటు భారత రక్షణ శాఖ ఉత్పత్తి మంత్రిత్వ ప్రత్యేక కార్యదర్శి శ్రీ హెచ్. ఎ సాదిక్‌కూడా ఉన్నారు

శ్రీ చావన్ దాదాపు ఒకగంట 45 నిముషాలు కృశ్చేవ్‌తో గడిపారు. ఇంత ఎక్కువ కాలం చర్చలు జరగడం చాలా అసాధారణ విషయం. సమావేశం స్నేహపూర్వకంగాను, నిర్మొహమాటంగాను జరిగినట్టుభారతీయవర్గాల వారన్నారు.

విదేశాలతో ఆర్థిక సంబంధాలు చూసే సోవియట్ కమిటీతో రేపు మంత్రి శ్రీ చావన్ జరిపే సంభాషణలలో తుది నిర్ణయాలకు వస్తారు.

సోవియట్ దేశానికి తనను ఆహ్వానించినందుకు భారతదేశానికి తమసహాయంయిస్తూ, సరిగా అవగాహన చేసుకుంటున్నందుకు మంత్రి శ్రీ చావన్ ప్రధాని కృశ్చేవ్‌కు కృతజ్ఞత తెలియజేశారు

తమ సంభాషణల ఫలితాలను గురించి భారత పార్లమెంటుకు తెలపనిదేఇక్కడ జరిగిన సంప్రతింపుల వివరాలు వెల్లడించబడవని తెలుస్తూంది

శ్రీ చావన్ పర్యటన ఫలితంగా భారత దేశానికి ఆర్థిక సహాయం చేయడానికి రక్షణ సామాగ్రి యివ్వడానికి దీర్ఘకాల సోవియట్ రుణం సమకూడినవని తెలుస్తూంది.

కృశ్చేవ్ ప్రసంగం

నేడు జరిగిన సంభాషణల సందర్భంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక వ్యవస్థను స్వాతంత్ర్యాన్ని బలపరచుటానేందుకు భారత దేశంతో తమ స్నేహ సహకారాలను సోవియట్ కొనసాగించుతుందని అన్నారు.

కీ. శే ప్రధాని నెహ్రూ పునాది వేసిన ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించుతున్న భారత దేశ శాంతి, తటస్థ విధానాలను కృశ్చేవ్ అభినందించారు. భారత-సోవియట్ దేశాల మధ్య దినదినాభివృద్ధి పొందుతున్న సహకారం పట్ల తమ హర్షం ప్రకటించారు. ఉభయ దేశాల ప్రజల సమైక్య కృషికి చిహ్నంగా ఉన్న భిలాయ్, తదితర నిర్మాణాలపట్ల తాము ఎంతో గర్వపడుతున్నామని అన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణకు, ప్రధాని శాస్త్రికి తమ అభివందనలను ప్రధాని కృశ్చేవ్ అందజేశారు. డాక్టర్ రాధాకృష్ణకు స్వాగతం యివ్వడానికి సోవియట్ ప్రజలు ఎంతో ఆతురతతో ఎదురుచూస్తున్నారని అన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రిగారు త్వరలో 'సోవియట్ యూనియన్ సందర్శించ గల్గుతారని ఆశాభావం వెలిబుచ్చారు

తనను, తన భార్యను ఆహ్వానించినందుకు ప్రధాని కృశ్చేవ్‌కు, సోవియట్ ప్రభుత్వానికి శ్రీ చావన్ తన కృతజ్ఞత తెలియజేశారు. భారత రాష్ట్రపతి శుభాకాంక్షలను అందజేశారు.

సోవియట్ సైనికులఆరోగ్యంగురించి, వారి సంరక్షణగురించి తీసుకుంటున్న జాగ్రత్తలను శ్రీ చావన్ ప్రశంసించారు వివిధ రంగాలలో భారతదేశానికి సోవియట్ యిస్తున్న సహకారానికి కృతజ్ఞత తెలిపారు. భారతదేశం తన ఆర్థికాభివృద్ధిని పంచవర్ష ప్రణాళికలను కొనసాగించుటందని శ్రీ చావన్ పునరుద్ఘాటించారు. అదే సమయంలో భారతదేశభద్రతను కాపాడుకొనేందుకు రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలిసిన అవసరం ఉందని అన్నారు.

శ్రీ చావన్ మాస్కోలోని సైనిక ఎకాడమీని సందర్శించారు

మాలినోవ్స్కీ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

కృశ్చేవ్‌లు పునాదివేసి నిర్మించిన భారత-సోవియట్ స్నేహం శాశ్వతమైనదీ దృఢతరమైనదీ, ఇక ముందు కూడా ఇతోధికంగా అభివృద్ధి చెందేదనీ శ్రీ చావన్ అన్నారు.

సోవియట్ రక్షణ మంత్రి శ్రీ మాలినోవస్కీ సమాధానం చెబుతూ భారత-సోవియట్ దేశాలమధ్య నానాటికి బలపడుతున్న, పెంపొందుతున్న మైత్రికి భారత రక్షణ ప్రతినిధి వర్గం రాక ఒక విస్పష్టమయిన విదర్శనమని అన్నారు.

ఉభయదేశాల రక్షణ బలాలమధ్య స్నేహసంబంధాలు విస్తరించడానికి దృఢపరచడానికి ఈ ప్రతినిధివర్గం రాక ధృవీకరించుతుందన్నారు. ఈ స్నేహసంబంధంవల్ల ఉభయ దేశాలవల్ల పరస్పర సంబంధాలు, సహకారము పెంపొందడంవల్ల సోగియటు ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారని మాలినోవస్కీ అన్నారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధికి కోర్పడటం ద్వారా తమ అంతర్జాతీయ కర్తవ్యాన్ని నిర్వహించుతున్న విషయాన్ని తెలుసుకొని సోవియట్ ప్రజలు ఆమితానందం పొందుతున్నారని అన్నారు

ఇండొనీషియాపై మలేషియా కుట్ర

బరావ, సెప్టెంబరు 8

మలేషియా తమ దీవులలోకి తక్షణం పొ



జెత్సర్ యంత్రవ్యవసాయ క్షేత్రం: భారత్ - సోవియట్ ల సహకారం

భారత దేశంలో కొత్తగా మరొక ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పే టందుకు కావలసిన మాదనలను తయారు చేయడానికని 1959లో భారత ప్రభుత్వం దాన్లే కమిటీ అనే ఒక ఉన్నతాధికార కమిటీని నియమించింది. సూరత్‌ఘర్‌లో నెలకొల్పబడిన కేంద్ర యంత్రవ్యవసాయ క్షేత్రం పాటించిన విజయాలనుదృష్టిలో పెట్టుకుని, సోవియట్ యూనియన్‌లో పెద్ద పెద్ద ఆహారధాన్యం విత్తనాలను నెలకొల్పడంలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు వహిస్తున్న ప్రధాన పాత్రను గమనించి యీ కమిటీ నియమించబడింది. దాన్లే కమిటీ చేసిన సిఫారసుల పరితంగా భారత ప్రభుత్వం సూరత్‌ఘర్‌కు సమీపంలోనే జెత్సర్ అనేగోట 30 వేల ఎకరాల ప్రాంతంలో ఒక కొత్త యంత్ర వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పడానికి నిశ్చయించింది. ఈ కొత్త వ్యవసాయక్షేత్రానికి కావలసిన పాదసహాయాన్ని వ్యాపార ప్రాతిపదికపై సోవియట్ యూనియన్ సప్లయి చేస్తోంది.

జెత్సర్ వ్యవసాయక్షేత్ర ప్రధాన దశ నిర్మాణానికి సంబంధించిన కంట్రాక్టుపై సంతకాలు జరిగిన సందర్భంలో 1964 మే 7 వ తేదీన, అప్పటి ఆహారాన్న సహాయ మంత్రి మైన శ్రీ థామస్ ఇలా అన్నారు: 'దరిత్రకు పునరావృతంఅయే అలవాటువుందని అంటారు. ఈ ప్రత్యేక సందర్భంలో అది నిశ్చయంగా అననే వేస్తోంది. సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రం విజయంవల్ల ప్రోత్సాహితులయిన దాని పొరుగునవే జెత్సర్‌లో, అంతేకాకుండగల మరో వ్యవసాయక్షేత్రాన్ని నెలకొల్పడానికి నిశ్చయించాము. ఆ క్షేత్రంకోసమని కేటాయించబడిన భూమి రాజస్థాన్ కాలువకు అందుబాటులో వుంది అరుబంలో పొదుపుకోసమని, సూరత్‌ఘర్‌క్షేత్రంతోపాటు దీనిలో 10 వేల ఎకరాలను సాగులోకి తేవాలని ఆశిస్తున్నాము తరువాత, వీటినప్పుడు అధికంగా లభించిన కష్టం, పాగులోనున్న భూమిని క్రమంగా 30 వేల ఎకరాలకు పెంచుకాము. ఈ క్షేత్రాన్ని సుమారుండిందిన కార్యకలాపాలన్నీ పేరుగానే అదుగుతాయి. కి ప సంవత్సర క్రమాక్రమ కాలంలో దీనికయ్యే ఖర్చు 156 లక్షల రూపాయలని అంచనా వేయబడింది. 1964 జనవరి నీజనునాటికి ఈ క్షేత్రంలో పని ప్రారంభంకావడానికి అవసరమైన దర్యాప్తన్నీ తీసుకోబడ్డాయి."

ఆగ్నేయ ఆసియాలో కెల్లా ఈ రకమైన క్షేత్రాలలో పెద్దది అయిన జెత్సర్ వ్యవసాయ క్షేత్రం ప్రాథమిక దశలో దాదాపు 25 వేల మణుగుల వత్తిని, సూనె గింజలను, 50 వేల మణుగుల పశుగ్రాసాన్ని ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేస్తుంది అంటేగాక, మూడవ ప్రణాళిక కాలంలో 800 మంది రెగ్యులర్ పనివారికీ, అంటే సుమారుగా అదనపు కూలీలకూ పని కల్పించ గల్గుతుంది.

జెత్సర్ వ్యవసాయ క్షేత్రంకోసం సోవియట్ యూనియన్ నుండి దిగుమతి చేసుకునే యంత్రాలూ, ఇతర పరికరాలూ 26 లక్షల రూపాయల విలువగలిగి వుంటాయి. అందులో 17 లక్షలు మొదటి దశకు సంబంధించినవి. మిగతా 9 లక్షలూ రెండవదశకు సంబంధించినవి.

సూరత్‌ఘర్ క్షేత్ర విజయానికి గుర్తింపు

1964 మే 7 వ తేదీన ఒప్పందంపై సంతకాలు జరిగినప్పుడు భారత ప్రభుత్వ సహాయ ఆహారమంత్రి శ్రీ ఎ. ఎం థామస్, భారత దేశంలో సోవియట్ రాయబారి ఐ. ఎ. బెనిక్షోవ్ అన్నారు.

భారతదేశంలో పెద్దస్థాయిన యంత్ర వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడంలో సోవియట్ ప్రభుత్వం చేస్తున్న సహాయానికి కృతజ్ఞతను తెల్పుతూ శ్రీ థామస్ ఇలా అన్నారు:

"ఈ పెద్ద యంత్రవ్యవసాయక్షేత్రాలను నెలకొల్పడంలో చేస్తున్న సహాయానికిగాను, గౌరవనీయులైన మీకూ, మీద్వారా సోవియట్ ప్రభుత్వానికి మా హృదయపూర్వక అభినందనలను అందజేయడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నాను."

సోవియట్ రాయబారి తమ ఉపన్యాసంలో "జెత్సర్ వ్యవసాయక్షేత్రాన్ని నెలకొల్పడమనేది వ్యవసాయరంగంలో పెంపొందుతున్న భారత - సోవియట్ ఐక్యతకు మరొక ఉదాహరణ" అన్నారు ఈ ఒప్పందం సూరత్‌ఘర్ వ్యవసాయక్షేత్ర విజయానికి నిజమైన గుర్తింపు అనికూడా అయన అన్నారు.

అధునాతన యంత్రాలు

సోవియట్ యూనియన్‌నుండి యంత్రాలను కొనడమనేది రెండు సంవత్సరాలపాటు జరుగుతుంది (1963-64, 1964-65).

జెత్సర్ వ్యవసాయ క్షేత్రానికి సప్లయి చేయబడే వ్యవసాయ యంత్రాలలో అత్యధిక భాగం అధునాతనమైనవి. వాటిలో ఇటీవలనే తూర్పొందించబడిన క్రాలర్ ట్రాక్టర్లున్నాయి వాటిని D T 54 A-S 4 ట్రాక్టర్లు అంటారు ఒక్కొక్కదానికి 5.8 హార్స్ పవర్ కలవి. వాటికి సాగుతూ కుడుచుకునే స్వేచ్ఛన్లు, విద్యుచ్ఛక్తితో బయలుదేరే పాప్పు, హైడ్రాలిక్ లిఫ్టింగ్ పిస్టాన్లూ అమర్చబడి వుంటాయి, దానివలాగాలు తొందరగా అరిగిపోవు. నడపడం చాల తేలిక. నమ్మకంగా పనిచేస్తుంది. అలాగే 100 హార్స్‌పవర్‌గల సి.-100 క్రాలర్ ట్రాక్టరు ఒకటి: సామాన్యపను లన్నిటికీ ఉపయోగపడే శక్తివంతమైన ట్రాక్టరు ఇది. నిర్మాణ స్థలాల్లో పనిచేయడానికి వీడుకూములను, వగలదున్నడానికి, పరకులను తోలేయడానికీ, పొలాలను బాగుచేయడానికీ ఇంకా అలాంటి పనులకూ అది ఉపయోగిస్తుంది.

అవేగాక, మరనాగట్లు, ఎరువులను జల్లే యంత్రాలు, విత్తులు జల్లే యంత్రాలు, పత్తి మొక్కలను నాటే యంత్రాలు, వాటి పనులను పరిచేసే యంత్రాలు, ధాన్యాలను కుప్ప పరిచే యంత్రాలు, మందులను చల్లేవి మొదలైన అనేక ఇతర వ్యవసాయ పరికరాలు సప్లయి చేయబడతాయి. ఇవన్నీకూడా దాదాపు వ్యవసాయ క్షేత్రంలో జరిగే పనులన్నిటినీ యాంత్రీకృత మొనర్చుతాయి.

భారత దరిద్రతలో మొట్టమొదటి సారిగా కోతకోసి నూర్చిడి చేసే యంత్రాలు సూరత్‌ఘర్ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్నాయి. జెత్సర్ వ్యవసాయ క్షేత్రంలో అధునాతనమైన CK-4. CKNP-4 అనే స్వయంగమన నూర్చిడి యంత్రాలనిచ్చేస్తాయి. అవి ఇతర కాయధాన్యాలను, వరి ధాన్యాన్ని కూడ నూర్చిడి చేస్తాయి జెత్సర్ క్షేత్రంలో మైక్‌కాట్ హార్వెస్టర్ ON-5 మైక్‌కాట్ పెల్లెట్ MKN-3 అనే యంత్రం సహాయంతో మొక్కజొన్న పంటను కోయడం, శుభ్రపర్చడం మొదలైన పనులన్నీ పూర్తిగా యాంత్రీకృత మవుతాయి.

ప్రాముఖ్యం

సూరత్‌ఘర్ వ్యవసాయక్షేత్రాన్ని సమీపించేవారికీ, ఇటీవలకు యిదారిగావున్న ప్రదేశ మంతా, భూమ్యాకాశాలు కలిసేచోటు వరకూ పచ్చని గోధుమ, బార్లి, ఆవ, వత్తిత్తులతో నిండిన భూమిగా మారిపోయినట్లు కన్పిస్తుంది. కి పేళ్ళ క్రితం యెడారిగావున్న సూరత్‌ఘర్ పరిసరాలు ఇప్పుడు ట్రాక్టర్లతోను నూర్చిడి యంత్రాలు తదితర వ్యవసాయక యంత్రాలతోను నుండడగావుంటే మంటభూమిగా మారిపోయింది.

తమ స్వంత పరికరాలతోనే వ్యవసాయం చేసుకుంటూ యంత్ర వ్యవసాయం అంటే ఏమిటో తెలియని, దుబ్బుపక్కల జిల్లాలలోని రైతులకు దీనినిచూసి, యంత్రాల సహాయంతో వ్యవసాయం చేయడంవలన లాభాలు ఎలా గుర్తించారు.

1960 ఫిబ్రవరిలో సోవియట్ మంత్రిమండలి అధ్యక్షులు శ్రీ ఎన్. ఎస్ క్రుశ్చేవ్, సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు అయనకు అనేక విలువైన సలహాలను ఇచ్చారు. అయనకు అభినందిస్తూ ఆ క్షేత్రంలోని కార్మికులు ఒక పాట పాడారు. దానిలో "సోవియట్ యంత్రం తన పరిపక్వ క్రమాన్ని తానే అదుపులో పెట్టుకోగలదా? పిల్లలను చేసే యంత్రంలోవున్న కోడిగుడ్డు తనకు ఎంత వేడిమి కావాలో దాన్నిచూసే పనివానికి తెలుపగలదా? నాగలి, పనిముట్టు అవసరంలేకుండా మొక్కలకు సత్తువ కలిగిందకుండా, తనంతతానే చేను దున్నగలదా? కొద్దికాలంక్రితం అయితే యీ ప్రశ్నలు విపరీతమైనవిగా తోచవచ్చు. కాని యంత్రశాస్త్రం బాగా అభివృద్ధిఅయిన నేడు వట్టి వూహాగానాలనుకునేవి కూడా యదార్థాలు అవుతున్నాయి.

ఉదాహరణకు, వ్యవసాయ రోగ ఎక్కువ శ్రమా విద్యుచ్ఛక్తి అవసరమయ్యేదనుకునే పనినే తీసుకోండి ట్రాక్టరును నడిపే డ్రైవరు అది ఎలా పనిచేస్తోందో దూసుకుంటూ దాన్ని నడ లి దక్షాల ట్రాక్టరు అయితే గంటకు 500 నుండి 1000 పౌండ్ల బరువూ స్టీరింగును తిప్పుతూ వుండవలసి వస్తుంది. దాన్ని చేసే ట్రాక్టరు అయితే గంటకు 600 పౌండ్లు దాని కంట్రోల్స్‌ను త్రిప్పివలసి వుంటుంది

కష్టమైన యీ పని సంతనీ, ట్రాక్టరు దానంతటదే చేసుకునేటట్లు చేయవచ్చును. అది చేయడం ఎలాగ? మొట్ట మొదట దున్నడాన్ని గురించి చీ ట్రాక్టరు ఎలా పనిచేస్తుందనే విషయాన్ని గురించి వివిధ పద్ధతులలో త్రిప్పరకు చేసే ఎనుసు గురించీ; అనుకున్న కర్తవ్యాన్నుంది దారితప్పకుండానున్న అవకాశాలను గురించీ ఇ పూర్తిగా ఇహ ముఖమైన సమాచారాన్ని సేకరించారు. ఆ తరువాత ఎలెక్ట్రానిక్ కంప్యూటర్లలో దాని సంకలిసి, క్రమబద్ధంగా వుండేటట్లు చేయాలి. దున్నే కార్యక్రమాన్ని తయారుచేయాలి. ట్రాక్టరుచేసే పనిని; నాగలి చేసే పనిని సక్రమంగా జరిగేటట్లు చేయడానికి వాటి కంట్రోల్స్‌కు సాంకేతిక సూచనలను తయారు చేయాలి.

స్వయంచోదక వ్యవసాయ యంత్రాన్ని రూపొందించిన ఆర్ యూనియన్ వ్యవసాయ ఇంజనీరింగు సంస్థలో సరిగ్గా యీ విధానమే అనుసరించబడింది.

సామాన్యంగా, సంస్థలలో మొక్కలను నాటి పండించే వ్యవసాయంలో ట్రాక్టరు డైవరు, నాగటి కర్రలు ఎలాదమ్ముతున్నాయో ఎప్పటికప్పుడు చూసుకుంటూ వుంటారు. అయినా కూడా ట్రాక్టరు కొంచెం వేగంగా నడిచేటప్పుడు కొన్ని మొక్కలన్నా కష్టం కలగకుండా చేయడం, కష్ట కలగకుండా చేయడం కష్టం అవుతుంది. ప్రధానాన్ని కని పెట్టి పరిచేయాలన్న కూడా యంత్రం నడిచేటప్పుడు వేగంగా కుదిపి దాన్ని నడిచేయలేక పోతాడు

ఇటీవలి పరకూ యీ సమస్యను పరిష్కరించడం సాధ్యపడదనుకునేవారు ఇప్పుడు ఆ వ్యవసాయ యంత్రానికి అమర్చే ఒక ఎలెక్ట్రానిక్ ట్రాన్స్‌డ్యూసర్ అనే పాదన ద్వారా ఆ సమస్యను పరిష్కారం అయిందింది, ఆ పాదనం నాగటి కర్రకూ దే స్థానాన్ని ఎప్పటికప్పుడు గ్రహిస్తూ మొక్కలకు దెబ్బ తగలకుండ దనుకు న్నప్పుడు, తప్పించేవిధంగా ట్రాక్టరు స్టీరింగును తిప్పుతుంది.

మొక్కల పెరుగుదలను అదుపులో పెట్టే పద్ధతి

మొక్కల పెంపకంలో బాగా ఈ స్వయంచోదక యంత్ర శాస్త్ర సూత్రాలను బాగా ఉపయోగించవచ్చు. మొక్కల పెరుగుదలను అదుపులో పెట్టుకోవాలంటే, నేలలో ఎంత చెమ్మ వున్నదీ, దాని పై భాగంలోనూ, దాని పైన గాలి ఎంత వేగంతో వీస్తుందీ, నెల్లుడు ఎంత వుందీ మొదలైనవీ కూడ పరిగణనలోకి తీసుకోవలసి వస్తుంది. ఇవన్నీ ఒక్కటి కాదు. ఇవన్నీ ఒకదానితో ఒకటి సంబంధించినవి. ఇవన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయి. ఇవన్నీ ఒకదానిపై ఒకటి ప్రభావం చూపుతాయి. ఇవన్నీ ఒకదానితో ఒకటి సంబంధం కలిగి వుంట

రేడియో

శుక్రవారం, సెప్టెంబరు 11
శక 1886 ★ భాద్రపద 20

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుభోదయం, ప్రసార విశేషాలు 6-40 అం వా: 6-45 హై రిలే: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె వా: 7-15 ఈనెలపాట 7-20 గాంధీమార్గము: 7-45 వోలేటి వెంకటేశ్వర్లు: 8-00 అం వా: 8-15 హై. వలె: 8-30 హై వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం: 11-45 మా. పాఠశాలలకు, 12-15 వార్తలు - వ్యాఖ్యలు, 12-30 కార్మికులకు: 1-00 వనితావాణి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 హై రిలే: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకు: 7-30 మ. రిలే: 7-45 మ. రిలే, 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామసంగీతం, 9-30 సాహిత్యనందిని: 9-45 వీణ: 10-30 అం వా 10-35 ప్రసార సమాప్తి - జనగణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 యాదగిరి లక్ష్మీనృసింహ సుప్రభాతం: 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా: 7-15 సంకీర్తనం, 7-20 వి. రిలే: 7-45 జయాల్, 8-00 అం. వా: 8-15 లలితసంగీతం 8-30 మండా సావిత్రిదేవి, 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 వి. రిలే: 12-15 హై. వి. వలె 12-30 వి. రిలే: 1-00 వి. రిలే 1-40 హిం. వా: 1-50 తె వా: 2-00 చిత్రసీమ, 2-10 ఉ. వా: 2-20 వేణువు: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 హై. వి. వలె, 7-00 తె. వా: 7-15 హై వి. వలె, 7-30 హిందీ ప్రసంగం: 7-45 హై వి వలె: 8-50 తారోజా పార్లమెంటు 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఉ వా, 9-30 వి. రిలే: 9-45 మధుకర్ ఫ్రెన్డ్స్ 10-30 అం. వా: 10-35 సమాప్తి-జనగణమన.

హైద్రాబాద్ - బి

కడప

265.1 మీ(1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

38.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 వాతావరణ మాదన. సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె: 12-15 లలితసంగీతం: 12-30 హై ఎ. వలె: 2-10 వీణ, వేణువు, వయొలిన్: 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం 6-00 హై ఎ. వలె: 6-20 గ్రామస్థులకు, 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు, 7-30 మ. రిలే: 7-45 మ. రిలే: 8-50 హై. ఎ. వలె, 9-15 లలితసంగీతం: 9-30 హై. ఎ వలె: 9-45 మండా సావిత్రిదేవి: 10-30 హై ఎ. వలె: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

6-40 అం వా, 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి 7-30 నాదస్వరం: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి:

211.3 మీ 1420 కిలోసై
41.90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం, 12-30 మ. ఎ. వలె, 1-00 మాదర్ నిగమ్స్ (శ్రీలంక): 1-30 అం. వా: 1-40 గీతమంజరి, 1-50 తె వా: 2-00 మధుర గీతం: 2-10 మ. ఎ. వలె: 2-40 ప్రసార సమాప్తి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 అం. వా. 6-05 మ. ఎ. వలె: 6-20 వాతావరణ మాదన, స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ-తమిళం: 6-35 శారదా సుకుమారన్, 7-00 తె. వా: 7-15 సంగీతమాలా: 7-30 జయభేరి (రూపకం తెలుగు): 7-45 మ ఎ. వలె, 8-50 తారోజా పార్లమెంటు 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా, 9-15 ఆంగ్లమున: 9-30 అంగమువ, 9-40 విరామ సంగీతం: 9-45 పాశ్చాత్యసంగీతం: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జనగణమన.

మంగళగిరిలో విద్యార్థి వర్తకం చేపట్టాడు ఇరవైమంది వర్తకులలో కొంతమందికి మాత్రమే ఇప్పటివరకు విద్యుం కోటాలు నిర్ణయించారు. ఈ కోటాదారులు అమ్ముతున్న విద్యుం కిలో 86 పైసలుగా నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర-వీరులగాథలు

తెలిసిన వివరాలను పంపించాలని శాసనసభ్యులు శ్రీ వావిలాల విజ్ఞప్తి

సత్తెనపల్లి, సెప్టెంబరు 10

శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఇట్లు వ్రాయుచున్నారు:

"భారత ప్రభుత్వంవారి ఆదేశానుసారంరాష్ట్ర ప్రభుత్వాలు భారతస్వాతంత్ర్యోద్యమ చరిత్రను వ్రాయించుచూ, అందుకు సంబంధించిన కమిటీలు వేసినట్లు తెలుస్తున్నది ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు హైదరాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్రను వ్రాయుటకు శ్రీ జోషి కృష్ణమాచారిగారిని, ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య చరిత్రను వ్రాయుటకు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారిని ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది ఈచరిత్రలతోపాటు వీటిలచరిత్రలు ఇంగ్లీషులో ప్రత్యేకంగా వ్రాయించుచున్నట్లుతెలుస్తున్నది

1906 నుండి 1946 వరకు భారత జాతీయోద్యమంలో అనేక ఘట్టాలు పోరాటాలు సాగాయి ప్రభుత్వ నిర్బంధానికి గురిఅయ్యారు, అనేకమంది తుపాకీ కాల్పులకు, లాఠీపోటులకు, నిర్బంధాలకు, కారాగార వాసానికి గురియైనారు వారిలో ఎవరూ తమచరిత్రయో, వేరో ఎన్నడో చరిత్రలో వ్రాయబడుతుందని ఆశించియుండలేదన్న మాట యెంత యదార్థమో-వారిపేరు సాహసాలు ఆ వ్రాయబడే చరిత్రలో వ్రాయబడడం మన ధర్మం అనేది అంత యదార్థమని అందరూ అంగీకరిస్తారని ఆశిస్తాను.

ఈ ఉద్యమాలలో పాల్గొన్న వలువురు రంగంలోనే గతించారు మరికొందరు వృద్ధాప్యం వల్ల గతించారు. మరికొందరు కారాగారవాసం వల్ల లాఠీ దెబ్బలకు అనేక రోగాలకు గురియై గతించారు. వారి పేర్లు అన్నీ ఈ చరిత్రలో ఉదహరింపబడడం అవసరం. ఆ విధంగా వారి పేర్లు ఉదహరింపబడకపోవడంవారికిచున్నతనం కాజాలదు. కాని చరిత్రకే లోటు అవుతుంది.

చరిత్ర వ్రాసేవారుకూడా ఈఉద్యమాలలో పాల్గొని ఆ యమ యాతనలు పడినవారై వుంటేవారిఅనుభవంలో సాహచర్యంలో అనేక మంది స్మృతికి వచ్చియుండేవారు. ఆ విధంగా కాకపోయినప్పుడు ఆ నాడు ఉద్యమాలలో పాల్గొని సజీవులైన వారితో సన్నిహిత సంబంధం కలిగించుకొని వారినుండి పేర్లు వివరాలు సంపుటనలు సేకరించడం అవసరం. ఈ పుస్తకంలో అయిదారు వేలమంది పేర్లు వుంటే చాలుననే ఆలోచనతో చరిత్రలు వ్రాయడంవల్ల అనేకమంది వీరయోధుల పేర్లు మరుగునపడే ప్రమాదం వుంది.

1940 లోగా అనేక జిల్లాలలో అట్టి చరిత్ర వ్రాయటానికి చాలా కృషి జరిగింది. ఉదాహరణకు అనాడు శ్రీయుతులు ఉన్నవ లక్ష్మీనారాయణ, రావినేని అప్పయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య. స్వామి సీతారాం గార్లతో ఒక ఉపసంఘం నియమించడం, వారు పాంఫలెట్లు, చరిత్రలు వివరాలు ఐస్తా మోతకు పరిపోను ప్రోగుచేయడం జరిగింది అని అన్నీ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆఫీసులో వుండిపోయినవి. అవికొన్ని ప్రస్తుతం లభించు అవకాశం వుందని తెలుస్తున్నది. ఇట్టిదే పశ్చిమగోదావరి జిల్లాలో కూడా జరిగింది వివరములు తెలియవు కాని, నెల్లూరులో కూడా జరిగింది. తూర్పు గోదావరి చరిత్ర మరువ శక్యమా.

ఈ విషయాలన్నీ క్రోడీకరించుటకు తీవ్ర ప్రయత్నం జరగాలి. తెలంగాణా, జాతీయ పతాకం, వందేమాతరం ఉద్యమాలక్రింద పాగిన త్యాగాల పేరులు ఎందరో ఉన్నారు, వారందరిని వదలడం చరిత్రకే అపచారం.

అందుచేత అనాడు జాతీయోద్యమంలో పాల్గొన్న వీరయోధుల చరిత్ర సమగ్రంగా వ్రాయబడడం అవసరం. ఈ చరిత్రలో వారి పేర్లు సంపుటనలు రాసినో ఇప్పటికి మరుపు రాగలిగినట్లే శాశ్వతంగా మరచిపోవడం సంభవిస్తుంది.

అందువలన ఈనాటికీ ఆనాటి ఉద్యమాలలో పాల్గొని ఇంకా సజీవులైనవారు తమకు తెలిసిన వ్యక్తుల జీవితగాథలు, గాథగా వ్రాసి ఉన్నంతవరకు క్రోడీకరించి అందలి పేర్లు చరిత్రలో ఉదహరింపబడి ఆ చరిత్ర యదార్థ చరిత్ర అగుటకు ప్రయత్నించాలి తెలిసిన వివరాలు "గౌరవవరిశోధనాధికారి, స్వాతంత్ర ఉద్యమంలో"ఎవరెవరు"3-4, 280 కాచిగూడా హైద్రాబాద్ అనే చిరునామాకు పంపాలి

అందులో క్రింది వివరాలుండాలి (1) స్వాతంత్ర వీరుని పేరు (2) జననం తేదీ, గ్రామం, తాలూకా (3) ప్రస్తుత చిరునామా (4) విద్యా విశేషాలు (5) వృత్తి (6) ఏవీ సంవత్సరాలలో శిక్ష, రిటెనన్ ఎన్నాళ్ళు పడింది. (7) తెలంగాణాకు సంబంధించినంత వరకు 1938, 1942, 1947 లల్లో (8) ఇప్పుడు పార్టీ సంబంధాలు (9) పోయినఆస్తి (10) ఇంకా రాజకీయసేవా సందర్భంలో చేసిన కృషి.

రాజమండ్రిలో శ్రీ శంకరరావు సంతాప సభ

రాజమండ్రి, సెప్టెంబరు 7

మహానటుడు శ్రీ అంకరాజు శంకరరావుగారి మరణానికి గీతాంజలి యూనిట్ ఆధ్వర్యాన లలిత లాడ్జిలో సంతాపసభ జరిగింది.

సభకు శ్రీ తన్నీరు బుల్లియ్య అధ్యక్షత వహించారు.

శ్రీ శంకరరావు నీతి నిజాయితీలతో ఏ ఒక్కరిచేతా వేలుపెట్టి చూపించుకోకుండా జీవితం గడిపారన్నారు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావు, శ్రీ ద్రోణంరాజు చినకామేశ్వర రావు, రావుప కళాసమితి కార్యదర్శి శ్రీ యానంరెడ్డి వెంకట్రావు, శ్రీ మారిన నరసన్న మొదలగువారు మాట్లాడారు.

శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరిగారు మాట్లాడుతూ అల్యూమినియం సొసైటీ తరపున 116 రూ॥ వారి కుటుంబానికి ఇవ్వగలమన్నారు.

శ్రీ శంకరరావు మరణానికి సంతాపాన్ని వెల్లిబుచ్చుతూ సభలో తీర్మానించారు. (వి. వి.)

చుక్కలూరులో కలరా: 5 మందిమృతి

చుక్కలూరు, సెప్టెంబరు 6

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా చుక్కలూరు గ్రామంలో ఆగస్టు 26 వ తేదీన కలరా మొదలై సెప్టెంబరు 3 వ తేదీ వరకు యిరవై మందికి తగిలింది అందులో 5 గురు మరణించారు. 27 వ తేదీ పంచాయతీ వారు రిపోర్టు చేయడం మూలంగా పాయంత్రం హెల్త్ యిన్‌స్పెక్టరు వచ్చి 23 పాయంత్రానికి 580 మందికి టీకాలు వేయ గలిగారు. చుట్టువల్ల కలరా వ్యాధివ్యాపిస్తూంది.

నెల్లూరుజిల్లా రాజకీయ పాఠశాల విద్యార్థులకు సూచనలు

నెల్లూరు, సెప్టెంబరు 7

ఈ నెల 15, 16 తేదీలలో జిల్లా రాజకీయ పాఠశాల దామరమడుగు గ్రామంలోనడుపుటకు దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది పార్టీ మహాసభలు అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసాలలో జరుగుతవి. మహాసభలు జరుపుటకుముందుగా సభ్యుల విజ్ఞానానికి కోడ్పడుటకు పార్టికాంగ్రెస్ ముందు ప్రవేశ పెట్టనున్న మూ నా యి దా కార్యక్రమం, సిద్ధాంత భేదాభిప్రాయములకు సంబంధిన డాక్యుమెంట్లను వివరించుటకు యీ పాఠశాల ఉద్దేశింప బడింది.

15 వ తేదీ పార్టీ ముసాయిదా కార్యక్రమం, 16 వ తేదీన సిద్ధాంత భేదాభిప్రాయములకు సంబంధించిన డాక్యుమెంట్లపై శ్రీయుతులు జి. యల్లమందారెడ్డి, వేములపల్లి శ్రీకృష్ణ వివరిస్తారు.

పాఠశాల 15 వ తేదీ ఉదయం 9 గంటల నుండి ప్రారంభమౌతుంది. ఉచితభోజన వసతులు వుంటాయి. పాఠశాలకు వచ్చు ప్రతి సభ్యుడు దామరమడుగు పార్టీ కాతాకు ఒక రూపాయ దుసుము చెల్లించాలి

దామరమడుగు (నెల్లూరు కడప రోడులో) నెల్లూరుకు 6 మైళ్ళలో వున్నది నెల్లూరు నుండి ప్రతి ½ గంటకు బస్సులున్నవి.

హరిజనులపై కేసు కొట్టివేత

తణుకు, సెప్టెంబరు 6

తణుకు అదిషనల్ డిస్ట్రిక్టు మునసబు మేజిస్ట్రేట్ కోర్టులో భారత శిక్షాస్మృతి 147, 148, 149, 323, 324 325 326 నిక్షిప్త క్రింద మోపబడిన నేరములను రద్దు చేసి, ఇరవై యిద్దరు ముద్దాయిలను వదలివేయుచూ తీర్పు చెప్పబడింది.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వేల్పూరు హరిజనవేట నివాసులైన ఇరవై యిద్దరు ముద్దాయిలు దొమ్మీగా 1963 ఆగస్టు 15 న ఉదయం తమకు వ్యతిరేకపక్షమునకు చెందిన 26 గురిని కొట్టినట్లు వారికి బలమైన గాయలు తగిలినట్లు ఆరోపించారు.

ప్రాసిక్యూషన్ 32 గురు సాక్షులను విచారించారు.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ కె. సద్భరాజు, ముద్దాయిల తరపున శ్రీ మంగెన పాపారావు (అడ్వకేట్) వాదించారు

రాజమండ్రి బిల్డింగ్ వర్కర్సుయూనియన్

రాజమండ్రి, సెప్టెంబరు 4

రాజమండ్రి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్సు జనరల్‌బాడీ సమావేశం శ్రీ జక్కా అప్పలస్వామిగారి అధ్యక్షతను విక్రమహాలులో జరిగింది. వార్షికసభ జమా-ఖర్చులు శ్రీఅల్లాడ అప్పలస్వామి ప్రవేశపెట్టగా ఆమోదించారు

నూతన సంవత్సరమునకు అధ్యక్షులుగా శ్రీ వందిరి రాములు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బొట్టా సుబ్బారావు, కోశాధికారిగా శ్రీ బండారు సన్యాసి, మరియు 26 గురు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ అంకరాజు శంకర్రావుగారి అకాలమరణమునకు సంతాపం తెలిపారు. (వి. వి.)

రాయలనాటక కళాపరిషత్ పోటీలు మార్చినెలకు మార్పు

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 6

కడపజిల్లా ప్రొద్దుటూరు శ్రీ రాయల నాటక కళాపరిషత్ సర్వసభ్య సమావేశం ఆగస్టు 30 న అధ్యక్షులు శ్రీ శి. ఎస్ సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది పరిషత్ గత సంవత్సరం కార్యక్రమాన్ని సమీక్షించారు.

ఇంతవరకు ప్రతిసంవత్సరం మే నెలలో జరుపుచున్న పరిషత్ వార్షిక నాటక, నాటిక పోటీలు యిక నుండి మార్చి మొదటివారములో నిర్వహించాలని ఆమోదించారు. ఈ సంవత్సరం పౌరాణిక, చారిత్రక విభాగములందు 'పాండవోద్యోగ విజయాలు" పోటీ యితివృత్తముగా నిర్ణయించారు. అందులో శ్రీ కృష్ణ పాత్ర నిర్వహణకు మామూలు వద్దతిలోగాక సమున్నత స్థాయిలో ఒక ప్రత్యేక బహుమతి నివ్వడానికి నిర్ణయించారు.

ఆసు బయలు రంగస్థలాలను నెలకొల్పాలన్న ప్రభుత్వ వుద్దేశాన్ని పురస్కరించుకొని, ప్రత్యేకముగా ప్రొద్దుటూరు పట్టణమునకు అలాంటి నదుపాయం అవశ్యకతను ఉద్ఘాటిస్తూ పరిషత్తు తరపున ప్రభుత్వమునకు ఒక దరఖాస్తు పంపుటకు తీర్మానించారు.

పాలకొల్లు నాటిక పోటీలు

పాలకొల్లు సెప్టెంబరు 4

పాలకొల్లులో మిత్రబృందం అధ్వర్యాన గత 8 సంవత్సరాల నుండి నాటిక పోటీలు నిర్వహించబడుతూ, విశేషంగా విజయవంతమై మిత్రబృందం, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా చిరునామాకు రు. 5.00 ఇ ప్రవేశ రుసుముతో దరఖాస్తు పంపాలి.

రాజమండ్రిలో స్త్రీల కళాశాలకు కృషి

రాజమండ్రి, సెప్టెంబరు 6

రాజమండ్రి పట్టణంలో స్త్రీల కళాశాలను స్థాపించే విషయమై చర్చించుటకు పట్టణంలోని స్త్రీ పురుష ప్రముఖులు పలువురు నేడు మున్సిపల్ హాలులో సమావేశమైనారు.

సమావేశానికి గురుకులం వ్యవస్థాపకులు శ్రీ తన్నీరు బుల్లియ్య అధ్యక్షత వహించారు.

శ్రీమతి అడ్డేపల్లి వివేకానందదేవి స్వాగతం చెప్పి, రాజమండ్రిలాంటి పట్టణంలో స్త్రీల కళాశాల అవశ్యకత ఎంతయినా వుందన్నారు. ఈ కార్యక్రమం కార్యరూపం ధరించేలా అందరూ చూడాలన్నారు.

శ్రీ యుతులు మద్దూరి శివరామకృష్ణయ్య, టి. ఎస్. ఎస్ రెడ్డి ఏ. ఎల్ ఎస్ వెంకట్రాయయ్య, పోతు కూచి సూర్యనారాయణమూర్తి డా. తోలేటి కనకరాజు, మందిరాజు చంద్రశేఖరం, మారిన నరసన్న, కంచుమర్తి శేషయ్యరావు, శ్రీమతి ఉండవల్లి లక్ష్మీసుబ్బారావు, శ్రీమతి సాధుజనాబాయి ప్రభృతులు స్త్రీల అభ్యున్నతికి ప్రథమ సోపానంపడిన రాజమండ్రిలో ఈనాటి వరకు స్త్రీల కళాశాల లేకపోవడం శోచనీయమన్నారు వచ్చేజూలైనాటికి ఏదో ఏర్పాటు స్త్రీల కళాశాలను స్థాపించడానికి పూనుకోవాలని పట్టణంలోని వివిధ ధర్మసంస్థల నుండి నిధులు సేకరించాలని చెప్పారు.

అధ్యక్షులు శ్రీ బుల్లియ్యగారు, వీరేశలింగం పంతులుగారి తోటలో కాలేజిని స్థాపించడం సముచితమన్నారు అందుకు ఆ స్థలంలో అవసరమైన పాకలు గురుకులం కమిటీ తరపున వేసి యివ్వగలమన్నారు

రాజమండ్రిలో స్త్రీల కళాశాలను స్థాపించాలనీ, అందుకుగాను, రాజమండ్రి హితకారిణీ సమాజంవారు కందుకూరి వీరేశలింగంపంతులుగారి ఆసందోద్యానవనాన్ని శేటాయించవలసిందని కోరుతూ, శ్రీమతి గోపీనాథ్ ప్రవేశపెట్టనతీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీమతి అడ్డేపల్లి వివేకానందదేవి (కన్వీనర్) గా శ్రీయుతులు డి. పట్టమతిరాజు టి. సత్యలక్ష్మీదేవి, ఎలూరి కామేశ్వరమ్మ, శ్రీయుతులు టి. ఎల్. ఎస్. రెడ్డి, ఏ. ఎల్ ఎస్. వెంకట్రాయయ్య, అడ్డేపల్లి నాగేశ్వరరావు, తన్నీరు బుల్లియ్యగార్లు సభ్యులుగా ఒక కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీమతి సత్యలక్ష్మీదేవి వందన సమర్పణ చేశారు. (వి.వి)

ఆంధ్ర నికేతనోన్నత పాఠశాల పాలకవర్గంపై ఆరోపణల ఖండన

వైరా, సెప్టెంబరు 4

ఖమ్మం జిల్లా వైరా గ్రామంలోని 'ఆంధ్ర నికేతన ఉన్నత పాఠశాల'అసంతృప్తిగానడుపబడుచున్నదనునదీ,జిల్లా పరిషత్ స్వాధీనము చేసుకొనుటకు నిర్ణయించుకొనినదని పరిషత్ కార్యదర్శి శ్రీ రావులపాటి ప్రసాదరావు తెలియపర్చినట్లు ఆగస్టు 29 న ఒక తెలుగు దిన పత్రికలో ప్రచురింపబడింది.

పాఠశాల అసంతృప్తికరముగ నడుపబడుచున్నదనేదిఅత్యంత సత్యదూరం ఈపాఠశాల జిల్లాలోగల మంచి పాఠశాలలో నొకటిగా రూపొందించబడింది. ఉన్నత ప్రమాణములను సాధించుచూ గత పది సంవత్సరముల నుండి మంచి చరిత్రను సృష్టించి ప్రజల అభిమాన, అనుకూలతల మన్ననల పొందియున్నది

1953 నుండి నిర్వాహముగా కృషి చేసి పాఠశాలను జిల్లాలో ఒక ప్రథమ శ్రేణి వాఠశాలగా రూపొందించిన నిర్వాహక వర్గం ఈ అసత్య ప్రచారమునకు తమ తీవ్ర అసమ్మతిని తెలియజేయుచున్నది. ఈ సందర్భముగా యథార్థ విషయమును తెలియచేయుట తమ విద్యుక్త ధర్మమని తెలుపుతూ, ఈ పాఠశాలను జిల్లా పరిషత్‌కు బదిలీ చేస్తూ కమిటీ ఆమోదించిన తీర్మాన పాఠాన్ని హెడ్మాష్టర్ ఇలా తెలియజేస్తున్నారు.

16-3-64 న ఆంధ్రనికేతనోన్నత పాఠశాల కమిటీ సమావేశమై పాఠశాలను జిల్లా పరిషత్‌కు బదిలీచేయుటకు గల కారణములను ఈ క్రింది విధముగా పేర్కొనుచూ తీర్మానించింది.

"1953 నుండి ఇప్పటివరకు జిల్లా పరిషత్ ఆవరణలోనే ఆంధ్రనికేతన ఉన్నత పాఠశాలకు కావలసిన భవనములు, షెడ్‌లు నిర్మించియున్నందునను అదేఆవరణలోఇరువది వేల రూపాయల ఖర్చుతో మాతనముగా భవన నిర్మాణంజరుగుచున్నందునను, ఆంధ్రనికేతన ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాల ఒకదాని నరసన ఒకటి అన్నటినుండి ఇప్పటివరకు విడివిడిగా నడుచుచున్నందునను ఈ రెండు పాఠశాలలను కలిసి ఒకే యాజమాన్యక్రిందకు తేవలెనను ప్రగాఢ అభిలాషవల్లను ఆంధ్రనికేతనను జిల్లా పరిషత్ పైనవారి యాజమాన్యమునకు బదిలీచేయుటకు తీర్మానించబడింది."

దానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తమ కెట్టి అదనపు ఆర్థికభారములేకుండునట్లుగా ఆంధ్రనికేతనను జిల్లా పరిషత్‌కు బదిలీ చేయుటకు అనుమతించింది.

చింతపల్లి గ్రామ కమ్యూనిస్టు సమావేశం

మర్రిపురం, సెప్టెంబరు 6

చింతలపల్లి గ్రామపార్టీ సభ్యుల పాక్షిక భూతిపరుల సమావేశం శ్రీ హరిదాసోహం ఆంజనేయులవారి అధ్యక్షతను జరిగింది. 30 మంది హాజరయ్యారు. కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు వెంకట్రామరాజు, వెంకట నర్సయ్యగార్లు హాజరయ్యారు.

బహుమానాలు అనేకం యివ్వబడుతున్నాయి.

"నవమవార్షిక పోటీలు" 1964 ఆగస్టుబరు 11 తేదీ నుండి 15 తేదీ వరకు జరుపబడు తాయి లోగడ జరిగిన పోటీలలో పాల్గొన్న సమాజములకు దరఖాస్తు ఫారాలు. విషయము నిబంధనలు సంపబడినవి క్రొత్త సమాజములు చిరునామా తెలియపర్చి సంపబడతాయి

పోటీలలో పాల్గొనగోరువారు 1964 సెప్టెంబరు 19 వ తేదీలోగా అందేటట్లు "కార్యదర్శి, యర్రగుంటపల్లి, పోస్టు" అనే చిరునామాకు దరఖాస్తు పంపాలి.

లేఖలు

టెలిఫోన్‌లపై అదనపు డిపాజిట్లు ఒత్తిడి

అయ్యా,

టెలిఫోన్ పెట్టించుకున్న వారివద్ద మొదట రు. 250/- లు డిపాజిట్ పెట్టించుకుని డిపాజిట్ మొంటు కనెక్షన్లు ఇచ్చియున్నారు. గ్రామాలలో ఇచ్చియున్న టెలిఫోన్లకు లోకల్ కాల్స్ మింజూరులై సంవత్సరం 18 రు 250/- లు వసూలు చేయుచు, ట్రంక్‌కాల్స్ చార్జీలు మినహాయించి ప్రతినెలా బిల్లులు ఇచ్చి, బిల్లు అందిన 15 రోజులు దాటకుండానే డబ్బు కట్టించుచు, సకాలంలో డబ్బు కట్టనియెడల కనెక్షన్స్ తీసివేయుదుమని బెదరించి, బకాయిలు లేకుండగా నెలవారీ బిల్లులు వసూలు చేయుచున్నారు.

ఎవరో ఎప్పుడో ఎక్కడో బిల్లులు కట్టకుండా గైడుహోజరు అయినారని, మొత్తం టెలిఫోన్‌లు పెట్టి చుకున్న వారందరినీ కఠినంగా అదనపు డిపాజిట్లు కట్టమని దండించుట న్యాయవిరుద్ధము, అడిషనల్ డిపాజిట్లు టెలిఫోన్‌కు ఒక్కొక్క విధంగా దండించి కట్టమనుట డిపార్టుమెంటు వారిచ్చిన నోటీసులో నిర్ణయించి టైములోపులోడిపాజిట్లుకట్టని యెడల, కనెక్షన్లు తీసివేస్తామంటున్నారు.

అగ్రిమెంటులో లేని నిబంధనలకు వ్యతిరేకంగా టెలిఫోనులు పెట్టుకొనని వారిపై రోజునకొక వద్దతిని, బలవర్తీగా అమలు జరుపుటకు డిపార్టుమెంటువారు ప్రయత్నం చేసేకన్న డిపాజిట్లుక ట్టనివారి టెలిఫోన్‌కనెక్షన్ తీసివేయుదుమని, వారు వ్రాసే నోటీసులలోనే మీరు పెట్టిన డిపాజిట్ డబ్బు, కనెక్షన్‌తీసివేయబోయేముందు రిటర్నుచేసి కనెక్షన్స్ తీసివేయుదుమని నోటీసుల్లో పేర్కొంటే, టెలిఫోన్లు పెట్టుకున్నవారికి కటువుగా నుండదని డిపార్టుమెంటులోని ఆఫీసర్లు గుర్తించక పోవడం శోచనీయం టెలిఫోన్లు గలవారి అదనపు డిపాజిట్లు మింజూరులై కఠిన నిబంధనలతో ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకొని ట్రంక్ కాల్ బిల్లు, బిల్లు కలెక్టర్ల ద్వారాగాని, ఎస్టేజి ఆఫీసులద్వారాగాని, సకాలంలో కట్టమని ఒత్తిడి జేయుచు బిల్లులు కలెక్టు చేయుటనమంజసమనిగుర్తించవలసియున్నది

యం. వీరరాఘవరావు, యం. యల్. ఏ కీర్లంపూడి.

దీర్ఘకాలం ఉప్పునిల్వ

అయ్యా,

ఉప్పు పట్టం, దానికి సంబంధించిన రూల్సు ప్రకారము ఎవ్వరూ ఉప్పును 5 సంవత్సరాలు దాటి నిల్వచేయరాదు అట్లు చేసినచో రూల్సు ప్రకారము 5 సంవత్సరాలకు మించి నిల్వయుంచిన ఉప్పును మళ్ళ లో కలిపివేయించునట్లు చేయాలి. అదిమానవులుఉపయోగించుటకు పనికిరాదు.

శ్రీ పుజ్జి సూరన్ననాయుడు అనే ఆసామి 14400 బస్తాల ఉప్పును 24 కుప్పలలో 1955 నుండి మంచిదరకోసం కళింగ పట్నం గ్రామములో నిల్వచేసి యుంచినాడు. అది ఎండా, వానలకుగురియైనవిషపూరితమైపోయినది.

ఈ విషయము భారత ప్రభుత్వం వారికి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారికి తెలిపాము ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి దర్యాప్తీ తీసుకోలేదు.

పాల్డా డిపార్టుమెంటు, హెల్త్ డిపార్టుమెంటు ఈ ఉప్పును విషేధించి ప్రార్థన.

ఎస్ అప్పారావు
ఉపాధ్యక్షుడు కళింగపట్నం సంచాయతీ.

గ్రామాధికారి అక్రమచర్యలు

అయ్యా:

పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి తాలూకా యర్రగుంటపల్లి గ్రామాధికారి చిదువురూ యిటీవల జరిగిన సంచాయతీ ఎన్నికల్లో తాము ఒక పార్టీ తరపున బహిరంగముగా ప్రచారముచేశారు. తాము చెప్పిన అభ్యర్థులకే వోట్లివ్వమనీ, లేనిచో గ్రామాధికారులుగా తాముచేయవలసిన పనులను, బంజరు భూములకు పట్టా లివ్వటములోనూ, దరఖాస్తులపై సంతకాలు చేయుటలోనూ ఏ విధంగానూ సహకరించమన్నారు. అవసరమైతే అనేక విధాలుగా తమ చేతిలో వున్న అధికారాన్ని వుపయోగించి పర్యవసానం చేస్తామని బహిరంగంగా వోటర్లనుబెదరించుచూ ప్రచారం చేశారు.

ఎన్నికలైన తరువాత తమకు వ్యతిరేకముగా ప్రచారము చేసిన వారినీ, వోట్లువేసిన వారినీ కక్షసాధించుటకు పూనుకుని శ్రీరంగనిలయం విశ్వనాథం అనువారి నిర్దలు హైస్కూలులో జరుగుచున్న పండగ రోజుగా వారికి కావలసిన అస్తి సర్టిఫికెట్ పై సంతకాలు చేయ నిరాకరించారు. అలాగే సుగ్గల సుబ్బారావు చిల్లర దుకాణం మీదకు వెళ్ళి ఏ చేవో అమ్ముచున్నట్లు లేనిపోని రిపోర్టులు రినియ్యాయిన్స్పెక్టరుతోయిప్పించారు

ఇంతకు పూర్వం ప్రత్తి దర్యయ్య ఇంటి మీద దొమ్మీచేశారని 10 మంది మీదా, పబ్లిక్ బాయికి అడ్డంగా వున్న కంచెను తీసి నీళ్లతోడుకుంటున్నారని 8గురు స్త్రీలతో సహా 11 మంది మీదా రిపోర్టులు చేసి పోలీసు డిపార్టుమెంటు ద్వారా కేసులు పెట్టించి అనేకఅవస్థలకుగురిచేశారు

గ్రామంలోని ప్రజలందరిపట్ల ప్రభుత్వోద్యోగులుగా నిష్పాక్షికంగా వ్యవహరించవలసిన యీ గ్రామాధికారు లిరువురూ, ఒక పార్టీగానూ, పాక్షికంగానూ తమ అధికారాన్ని వుపయోగించి, తమ మాట వినవినారిని అనేక విధాలుగా బాధించుచున్నారు.

ఈ పరిస్థితులను విడిచిన ద్వారా చింతలపూడి మకాంల

"ఇల్లు తగులబడిన రోజున రాఘవమ్మ, సుబ్బారావు ఊళ్లో లేరు"

డిఫెన్సు సాక్షి దుర్గాప్రసాదరావు సాక్ష్యం

బందరు, సెప్టెంబరు 8

ఈ రోజు స్పెషల్ అసిస్టెంటు పెద్దమ్మ జడ్జి కోర్టులో మధ్యాహ్నం డిఫెన్సు సాక్షుల విచారణ ప్రారంభమైనపుడు మొదట వెన్నెల కంటి దుర్గాప్రసాదరావును విచారించారు.

(ఉదయం సుబ్బారావు, రంగాకుల వాఙ్మూలాలను రెండవ కేసులో తీసుకొన్నారు.)

వాడు కొక్కిలిగడ్డ రాఘవమ్మ యింటిలో ఒక భాగంలో అద్దెకుంటున్నవాడు.

తాను హోటలులో గత 5, 6 సంవత్సరాలుగా సప్లయరుగా వుంటున్నానని చెప్పాడు.

ఇంకా ఇలా అన్నాడు:

"కొక్కిలిగడ్డ రాఘవమ్మ (నాలవ ముద్దాయి) యింటిలో నాలుగు భాగాలున్నాయి. కట్టుకు 50 గజాలు దూరాన ఆ యిల్లువుంది. నేను రాఘవమ్మయింట్లో ఏటివైపున్న మొదటి భాగంలో కాపురముంటున్నా. (మూడవ భాగంలో వుంటున్నానని ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పాడు) నా భాగం తర్వాత రాఘవమ్మ, ఆ తర్వాత ముస్తఫా అనే లారీ డ్రైవరు కాపురముంటున్నారు. నేను ఒంటరిగానే వుంటున్నా ముస్తఫా కుటుంబంతో కాపురం ఉంటున్నారు. రాఘవమ్మ యింటికి ముందు వసారావున్నది రాఘవమ్మ యింటికి తూర్పువైపున ఒక సందు వున్నది. నేనున్న భాగానికి ఏటివైపున వున్న యింటిలో కోటమ్మ కాపురముంటుంది. ఆమె యింటి గుమ్మం ముఖం కూడా తూర్పు వైపుగా వుంటుంది. కోటమ్మ యింటికి దక్షిణాన, తూర్పు - పడమరగా ఒకవీధి వుంది. ఈ సందు, రాఘవమ్మ ఇటి ముందు సందు ఒకదాన్నొకటి క్రాస్ చేస్తాయి.

కోటమ్మ ఇంటికి పక్కనవున్న చిత్రాలకు అవతల నరసింహారావు ఇల్లువుంది ఆ ఇంటికి తూర్పువైపున రెడ్డోజి వెంకాయమ్మ ఒంటిట్టాడ పాకలో నివసిస్తూంది. ఆ పాకలోని ఒక భాగంలో వెంకాయమ్మ, రెండో భాగంలో వట్టి రాములు నివసిస్తున్నారు. వెంకాయమ్మ దక్షిణ వైపు భాగంలోవుంటుంది. వెంకాయమ్మ ఆమె కూతురు ఆ భాగంలో కాపురం చేస్తుంటారు.

వెంకాయమ్మ యింటికి ఉత్తరాన, బజారుకు అవతల, దల్లా రాఘవమ్మ వుంది. దల్లా రాఘవమ్మ వుంటున్న ఇంట్లో రెండు భాగాలున్నాయి.

కొక్కిలిగడ్డ రాఘవమ్మ యింటికి సరిగ్గా ఎదురుగా ఖాళీ స్థలం వుంది.

వెంకాయమ్మ కొడుకు రత్తయ్య నాకు తెలుసు. ఈ రత్తయ్య ఉగాదిరావు యింటికి తమూల నివసిస్తూంటాడు (రత్తయ్య వెంకాయమ్మ ఒకేచోట నివసిస్తారని ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పారు.) రెడ్రోజు వెంకాయమ్మ వుండే భాగంముందు విలబడితే నాల్గవముద్దాయి యిల్లు కనుపించదు.

తాటాకు దడులు అడ్డంవుండటంవల్ల ఆ ఇల్లు కనపడదు. వెంకాయమ్మ యింటికి, నాలుగవ ముద్దాయి యింటికి మధ్య 2-3 గజాలు దూరం వుంటుంది.

నే నుంటున్న భాగానికి నా పక్కనున్న తమ్మిశెట్టి కోటమ్మ యింటికి మధ్య ఒక్క అడుగుదూరం వుంటుంది. మధ్యన తడిక అడ్డు వుంది. కోటమ్మ యింటికి వెనుక అంటే పడమటిగా ఇళ్లు వున్నాయి. కోటమ్మ యింటికి వెనుకపక్కగా అనుకొని ఎల్లమ్మ యిల్లు వుంది.

నాలుగవ ముద్దాయి యింటికి సరిగ్గా వెనుక టి. రాములు ఇల్లు వుంది.

ఈ రెండు ఇళ్ళమధ్య ఖాళీస్థలంలేదు. మామిడిస్థలమదే స్థలంమాత్రమేవుంది

ముద్దాయి రాఘవమ్మ యింటిముందు బాటాకుదడివుంది. ఈ దడి రెండుగజాల ఎత్తు వుంది.

ముస్తఫావుంటున్న భాగానికి పక్కగా నాలుగు గజాల వెడల్పుగల గొయ్యివుంది

9-6-84 న ఉదయం హోటలుకు ఎనికి వెళ్ళి మధ్యాహ్నం 2-2½ గంటలకు తిరిగి వచ్చాం. నేను హోటలులోనే భోజనంచేస్తా ఆ సాయంత్రం ఆడగుంటలకు యిళ్ళు తగులబడతాయనే పుకారువిన్నా.

నేను రాత్రి మళ్ళీ డ్యూటీమీద తిరిగివచ్చే సరికి (11-11½ కు ఇటికి వస్తా) ఆ రోజున ముస్తఫా ఇంట్లో లేడు, అతని భార్యా, అత్తగారు మాత్రమే వున్నారు. రాఘవమ్మ, ఆమె కొడుకు సుబ్బారావు కూడా లేరు. ఆ రోజున సుబ్బారావునుచూడలేదు అంతకుముందురోజు అంటే 8 వ తేదీన ఉదయం 7-8 గంటలమధ్య మాదా అంతకు రెండు రోజుల ముందే రాఘవమ్మ ముద్దాయి వెళ్ళింది.

పుకారు విన్న తర్వాత నా పెట్టె, బెడ్డింగు తీసుకొని నా చెల్లెలు గారి ఇంటికి వెళ్ళాను నేను వుండగా రాఘవమ్మ రాలేదు.

ఈ పుకారు అక్కడజనం అనుకొంటూ డగా విన్నా. అప్పుడు ముస్తఫా కుటుంబం ఏమిచేస్తున్నారో తెలియదు వెంకాయమ్మగాని తల్లా రాఘవమ్మగాని ఏమిటి వంతులుగారూ వెళ్ళిపోతున్నారు అని నన్నడగలేదు. వాడు బాకు అసలు అరోజు కనపడలేదు.

మా యింటిముందున్న బజారు 2 గజాలు వెడల్పుగా వుంది. కోటమ్మ యింటికి దక్షిణాన తూర్పు, పడమరలుగా వున్న బజారుకూడా అదే వెడల్పులో వుంటుంది. మాయింటినుంచి పైరెండు బజారులు కలిసే చోటుకు 10 గజాలు దూరం వుంటుంది.

నాలుగవ ముద్దాయి యింటికి వెంకాయమ్మ యిల్లు ఆగ్నేయ మూలలో వుంటుంది ముద్దాయి యింటివెనుక భాగానికి వెళ్ళటానికి గుమ్మాలు లేవు గోడేవుంది.

ముస్తఫా యింటికి ఉత్తరంగా అనుకొని ఒక మడుగుకొలది వుంది.

ఎల్లమ్మ యింటిగుమ్మం బజారులోకి వుందది.

మా యింటికి, కోటమ్మ యింటికి మధ్య నడిచే దారి ఏమీలేదు"

పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రాస్ - పరీక్ష

డిఫెన్సు సాక్షిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రాస్ - పరీక్ష చేయగా యిలా చెప్పాడు

'నేను కాపురంవున్న రాఘవమ్మ యింట్లో ఒక సంవత్సరంగా వున్నా నా భార్య, బిడ్డలు ఆమె తల్లిగారి యింట్లో 10 సంవత్సరాలనుంచి వుంటున్నారు. నేను వాళ్ళను వదిలేశాను నేను ఒక్కడినే వుంటున్నా

నాకు నెలకు ఇరవై అయిదు రూపాయలు జీతం. రోజుకు ఇరవై బేటా. ఏ పార్టీతో నాకు సంబంధం లేదు. కమ్యూనిస్టుపార్టీతో నాకు సంబంధంలేదు. వెంకటరత్నం, సుబ్బారావుల సంగతి నాకు తెలుసు వాడు కమ్యూనిస్టులని నాకు తెలియదు. వెంకటరత్నం ఏమి చేస్తాడో నాకు తెలియదు. కృష్ణలంకలో నా గొడవేదో నేను చూసుకొంటాను ఇతరుల పొడగుల వాళ్ళెవరో, ఏమిచేస్తారో నాకు తెలియదు. వాళ్ల ఇళ్ళకు నేను వెళ్ళను.

ప్రకాశంపురంలో ఇప్పు ఒక ప్లాను ప్రకారం కట్టలేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాడు కట్టుకొన్నారు. ఇంటికి ఇంటికి మధ్య ఖాళీస్థలాలు ఎక్కడైనా వుంటే వాటిలో జనం నడుస్తూ వుంటారు. మా ఇంటి ముందున్న నందులో తూర్పుగా బజారు లున్నాయి. ఎంత దూరాన్నుంటాయో చెప్పలేను. పడమరగా కూడా కొన్ని బజారు ఉన్నాయి కాని ఎంత దూరమో చెప్పలేను. ఒక బజారుకు ఒక బజారుకు మధ్య ఇళ్ళున్నాయి.

కాలవకట్టవరకూ ఉత్తరాన కోటమ్మ ఇంటిపక్కన తప్ప తూర్పు పడమరల బజారు లేదు. ఈ బజారుకు కాల్వకట్ట 70-80 గజాల దూరం వుంది

ముద్దాయి రాఘవమ్మ యింటికి వెనుక నున్న రాముల యింటికి తూర్పు పడమరల బజారుకు మధ్య పదియిళ్ళున్నాయి. రాములు ఆ బజారుకు వెళ్లాలంటే ఇళ్ళమధ్య కొచ్చి వెళ్ళాలి. మా యింటి ముందు బజారుకు రావాలంటే రాఘవమ్మ యింటి పక్కనుంచే రావాలి ఎల్లమ్మ తూర్పు - పడమరల బజారులోకి ఇళ్ళ మధ్యస్థలాల మంచి వెళ్లాలి.

అక్కడ ఇళ్ళు వేసుకొన్నవారికి పట్టా లున్నాయో లేదో తెలియదు.

8 వ తేదీ నుంచి మా చెల్లెలుగారి యింట్లోనే వున్నా. మళ్ళీ రాఘవమ్మ యింటికి వెళ్ళలేదు.

రాఘవమ్మ యింటికి ఎదురుగా ఎత్తయిన ప్రదేశం మీద యిల్లుందేమో నేను ఎరీజగా చూడలేదు.

వెంకాయమ్మ, దల్లా రాఘవమ్మ రత్తయ్యలతో నాకు పరిచయంలేదు. ఎళ్ళు నన్ను సంతుడుగారు" అని ఏలవలేదు వారితో నే నెప్పుడూ మాటలాడలేదు, ఎవరైనా వారిని పిలిచినపుడు వారిపేర్లు పలానా అని తెలుస్తుంది. పొరుగువాళ్ళు కాబట్టి నాకు పేర్లు తెలిసాయి.

నేను యిల్లు ఖాళీచేసినపుడు ఇల్లుగలవారి దెవరూలేరు కాబట్టి చెప్పకుండానే వెళ్ళిపోయాను. అప్పటికి వెలపైన నాలుగు రోజులు అద్దె ఇవ్వాలి. వాళ్ళు నాకు కనపడలేదు. నేను వాళ్ళకు కనపడలేదు. రాఘవమ్మ అప్పుడప్పుడూ విజయవాడలో రెండుమూడుసార్లు కనపడినా ఆమె అడగలేదు నేను యివ్వలేదు. మే మే మీ మాట్లాడుకోలేదు నన్ను సాక్ష్యం వేసుకొంటాను సాక్ష్యం చెప్పమనీ ఆమె నన్నడగలేదు.

నమను నాలుగోతేదీన వచ్చినప్పుడే కేసు వుందని నాకు తెలిసింది. నే నేమీ అబద్ధపు మాటలు చెప్పలేదు. నన్ను సీ. ఐ. డి. ఇన్‌స్పెక్టరు ఇబ్రహీంపోయిన 10-15 రోజుల తర్వాత విచారించాడు.

తిరిగి డిఫెన్సు వకీలు పరీక్ష చేసినపుడు తనకు భోజనం పెట్టి 25 రూపాయలు యిస్తారని, ఉదయం 8 గంటలకు వెళ్ళి మధ్యాహ్నం 2 గంటలకు వస్తానని, మళ్ళీ 4-5 గంటలకు వెళ్ళి రాత్రి 11-11½ గంటలకు వస్తానని చెప్పారు.

మహమ్మద్ గౌస్ సాక్ష్యం

రెండవ డిఫెన్సు సాక్షి మహమ్మద్ గౌస్ ఇలా సాక్ష్యం చెప్పాడు:

'బెజవాడ కృష్ణలంక ప్రకాశంపురంలో నా స్వంత ఇంటిలో సుమారు 11 సంవత్సరాల నుంచి కాపురముంటున్నా. (అమీనాబీ వుంది) ఆదం సాహెబు ఇల్లు మాయింటికి పడమరగా ఉంటుంది, ఆదం యింటి గుమ్మం తూర్పువైపు వుంది. నేను యిల్లు కట్టుకొన్న తర్వాతనే ఆదం ఇల్లు కట్టాడు మా రెండు ఇళ్ళమధ్యన ఒక రోడ్డువుంది. మాయిల్లు ఉత్తరంవైపు వుంది.

ఆదం యింటికి ఉత్తరంగా మహంకాళి వెంకన్న యిల్లు వుంది మాయింటికి, ఆదం సాహెబు యింటికి మధ్య ఉన్న బజారు మహంకాళి వెంకన్న యింటివద్ద తూర్పుకు తిరుగుతుంది.

ఆ రోడ్డు 50 గజాల దూరంపోయి ట్రంకురోడ్డు వైపు మలుపు తిరుగుతుంది.

ఈ ప్రాంతంలో ఇళ్లు అన్నీ మిశ్రగోడలతో కడతారు. తరచుగా వరదలు వస్తుంటాయి. కాబట్టి ఈ పద్ధతిలో గోడలు కడతారు

ఆదం ఇంటిగోడలు సుమారుగా అయిదడుగులు ఎత్తువుంటాయి విట్టాడలు 4½ గజాలు ఎత్తు వుంటాయి నేను ఆదం యింటి లోపలికి రెండు మూడుసార్లు కొకసారి వెళుతూ వస్తూ వుంటాను. ఆదం యింట్లో మూడుభాగాలున్నాయి. దక్షిణ భాగంలో ఆదం సాహెబ్, మధ్యభాగంలో జహరాబీ (నాకు పిన్నమ్మ అవుతుంది) కొడుకుతోను, మూడవ భాగంలో తూర్పు ప్రక్కన ఆదంసాహెబు పిద్దభార్య హలీమాబీ పడమటప్రక్క ఆమీనాబీ నివసిస్తున్నారు. హలీమాబీ నివసిస్తున్న భాగానికి వసారావుంది ఒక భాగానికి ఒక భాగానికిమధ్య మిడతగోడలు అడ్డంవున్నాయి

సాక్ష్యం ముగియకముందే కోర్టు వాయిదా పడింది.

డిఫెన్సు వకీలు ఫిర్యాదు

ఆమీనాబీ తల్లిని డిఫెన్సు సాక్షిగా తీసుకొనిరావాలని మేమనుకొన్నామని కాని ఆమె యింటిముందు నలుగురు పోలీసులు కాపాలా కాస్తున్నారని అందుచేత డిఫెన్సు సాక్షుల విస్తు ఇవ్వటంలో ఇబ్బందిపడ్డామని విషయం కోర్టువారు గమనించాలని డిఫెన్సువకీలు శ్రీ కె. శ్రీనివాసమూర్తి ఈ రోజున ఫిర్యాదుచేశారు.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి రూ 600 కోట్లు

రాజమండ్రి, సెప్టెంబరు 8

నాల్గవ ప్రణాళికా కాలంలో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి రూ 600 కోట్లు అయ్యపెట్టవలసి వుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ అన్నారు

సహకార నూలుమిల్లు శంకుస్థాపనోత్సవ సభలో ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి వ్యక్తులు సమిష్టిగా ముందుకు రావాలని కోరారు.

ఈ మిల్లు ఉత్పత్తి చేసే నూలును కో-ఆపరేటివ్ సొసైటీలకు సరఫరాచేయటంవల్ల చేనేతకవని వారికి సమస్యలాలు సరకు పరిష్కారమవుతుందని పంచాయతీరాజ్‌మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు

ఈ మిల్లులు ఉత్పత్తి ప్రారంభించి శేనూలు బ్లాక్‌మార్కెట్టు బారి చాలా తగుతుందని సహకార మంత్రి శ్రీ కోట రామస్వామి అన్నారు.

బోనస్ సిఫార్సుల తారుమారు

రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

బోనస్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం తారుమారు చేసింది ఇదువల్ల పార్శ్రామిక రంగంలో తీవ్ర అశాంతి తప్పదు. ఈ సమస్యపై సభలో వర్షపుజవాబు అంటూ రాజ్యసభలో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా, సి. కె. కుమారన్(అంధ్ర) డిమాండు చేశారు.

ప్రభుత్వం యీ సమస్యపై ఒక ప్రకటన చేస్తుందని సభాధ్యక్షుడు జవాబిచ్చారు.

నేపాల్ భూభాగాలు తమవిగా మ్యాపులలో చిత్రించలేదని చైనా

కాఠ్మండు, సెప్టెంబరు 8

తూర్పు నేపాల్‌లోని అధిక భూభాగాన్ని, ఎవరెస్టును తమ ప్రాంతాలుగా చైనావారుతమ మ్యాపులలోముద్రించారన్న ఆరోపణ పూర్తిగా అబద్ధమని చైనా తిరస్కరించింది.

పెకింగ్ బొగోళక పరిశోధనలు" అనే వ్యాసం 'ప్రావ్దా' ప్రచురించిన తదుపరి అమ్యాపులపై రష్యా, చైనాలు వెలువరించిన అభిప్రాయాలు నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ వెలువరించింది.

ప్రావ్దా వ్యాసం చైనా పార్యగ్రంథాలలో ముద్రింపబడిన మ్యాపును ఆధారంగా వ్రాయబడిందని తాము భావిస్తున్నట్లు సోవియట్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మ్యాపులలో అర్కాకూడా "చైనా రాష్ట్రం" లోని భాగంగా చూపిందబడిందట.

ఎవరెస్టు ఉత్తర భాగం టిబెట్ వైపు ఉన్నప్పటికీ, ఎవరెస్టు నేపాల్ భూభాగం లోనిదని నేపాల్ విదేశాంగ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.

డాక్టర్ రాజారావు బహుముఖ ప్రజాసేవ

స్థానిక సభలో శ్రద్ధాంజలి

విజయవాడ, సెప్టెంబరు, 8

డాక్టర్ రాజారావు ప్రభుత్వ వర్తకసభ నేటి సాయంత్రం ఇక్కడ రామమోహన్ లైబ్రరీ హాలులో జరిగింది. నాటక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస చక్రవర్తిగారు అధ్యక్షతవహించారు.

డాక్టర్ రాజారావుగారు వైద్య వృత్తిద్వారా సేవగాక, ప్రత్యేకంగా నాటక కళకు, ఔత్సాహిక నాటక ఉద్యమానికి చేసిన బహుముఖసేవను గురించి శ్రీ యతులు మద్దుకూరి చంద్రశేఖరరావు, ఎల్లోరా, సుందర నర్యనారాయణ, శ్రీనివాస చక్రవర్తిగార్లు మాట్లాడారు

తొలుత వివిధ నాటకసంస్థల ప్రతినిధులు రాజారావుగారికి శ్రద్ధాంజలి సమర్పించారు.

సభానంతరం ఆంధ్ర అర్ట్ థియేటర్‌వారు శ్రీ నందిపినిచేసిన 'తిరుపతి' నాటకాన్ని ప్రదర్శించారు.

షోలాపూర్, హైద్రాబాద్ జాతీయ రహదారి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

షోలాపూర్ హైద్రాబాద్‌లమధ్య నిర్మింపబడే జాతీయ రహదారి 181 మైళ్ళు పొడవుంటుందని రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహద్దిన్; రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. దీనిలో 18 మైళ్ళు వెడల్పుగాను మిగతాది సన్నగాను వుంటుంది.

జాతీయ రహదారుల వెడల్పు విషయంలో నిర్ణీత ప్రమాణాలు ఏవీ నిర్ణయించ బడలేదు రహదారి వెడల్పు రాకపోకల రద్దీనిబట్టి నిర్ణయించబడుతుంది. షోలాపూర్ హైద్రాబాద్‌ను కలిపే రహదారియిద రోజుకు సుమారు 2 వేల బస్సులు నడుకు రవాణా అవుతుంది. కాబట్టి ఈ రహదారిని వెడల్పు చేసే విషయానికి అధిక ప్రాముఖ్య మివ్వనవసరం లేదు

తూర్పు పాకిస్తాన్‌లోని బారిసాల్ సబ్‌డివిజన్‌లో కాలమేఘ సదిలో నూరుమంది ప్రయాణీకులతో లాంచీ మునిగి పోయింది

మానుకోట సమితిలో కలరావల్ల నూర్గురి మృతి

మానుకోట సెప్టెంబరు 8

వరంగల్‌జిల్లా మహబూబాబాద్ బ్లాకులో కలరా వలన యిప్పటికి నూరు మంది మరణించినట్లు తెలుస్తున్నది.

ఇప్పటికి నెల రోజులనుండి మానుకోట బ్లాకులో కలరా వ్యాపించి, రోజురోజుకు ఉధృతమయ్యింది.

రెడ్యాల గ్రామస్థులు యింజక్షన్‌ల కొరకు దరఖాస్తు పెడితే మందులు లేవన్నట్లు తెలుస్తున్నది. అధికారుల ఉపేక్షధోరణం వలననే యింతమంది చనిపోయినట్లు ప్రజలంటున్నారు.

'ఉన్న బోనస్ తగ్గించబోకండి!'

యజమానులకు ఐ.యన్.టి.యు.సి. నాయకునిహెచ్చరిక

మద్రాసు, సెప్టెంబర్ 8

అధికధరలసమస్యమై పార్శ్రామికరంగంలో పరిస్థితి యిప్పటికే చాలా ఆందోళనకరంగా వుంది. కాగా పూర్వకంటే బోనస్ మొత్తాన్ని తగ్గించి దక్షిణాది జౌళి పరిశ్రమలో మరింత గందరగోళం సృష్టించవద్దు అంటూ తమిళనాడు ఐ.యన్.టి.యు.సి నాయకుడు శ్రీ జి రామానుజం నేడు కోయంబత్తూరు మిల్లు యజమానులకు విజ్ఞప్తి చేశారు.

ఎస్థితి పూర్తిగా చేయిదాటి పోలేదు. అందుకని సమ్మె బెదిరింపులకు పూనుకోకండి' అంటూ ఆయన కార్మికులకు సలహా యిచ్చారు.

బోనస్‌సమస్యపై స్థానిక ట్రేడ్‌యూనియన్లకూ, దక్షిణాది మిల్లు యజమానులు అసోసియేషన్‌కు మధ్య యీ వారం జరిగిన సంప్రతింపులు విఫలమైన సందర్భంలో రామానుజం యీ ప్రకటన చేశారు.

దేశంలో దారిద్ర్యంతో ప్రమగ్గుచున్న 80 శాతం ప్రజలకు కనీస అవసరాలను ఏర్పాటు చేయలేకపోతే భారతదేశంలో సామ్యవాద ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పటం అసంభవమని శ్రీమన్నారాయణ అన్నారు.

బిరేన్ మిత్రా రాజీనామాకు అధిష్టానవర్గం అనుమతి

ఒరిస్సా ముఖ్యమంత్రిగా తిరిగి బిజూపట్నాయక్ ఎన్నికయ్యే అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవికి, శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి శ్రీ బిరేన్‌మిత్రా రాజీనామా యివ్వడానికి కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు అంగీకరించింది

ఒరిస్సా ముఖ్యమంత్రినుండి బోర్డుకందిన లేఖను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం జరిగింది.

మిత్రా వారను దెవరనే విషయంలో పార్లమెంటరీబోర్డు ఎట్టి పర్చ జరపలేదని పత్రికల వారికి పార్టీ ప్రతినిధి చెప్పారు. బోర్డు సమావేశానికి ముందు ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి బిజూపట్నాయక్ కామరాజ్‌ను కలుసుకొని ఒక గంట మాట్లాడారు.

పార్లమెంటరీ బోర్డు సమావేశానంతరం రాత్రి - కామరాజ్‌నాథార్ల మధ్య 40 నిమిషాలు సంప్రదింపులు జరిగాయి.

కేరళ, ఒరిస్సా సంక్షోభాలను గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసధిష్ఠానంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యివ్వవలసి వచ్చిందీ శ్రీ మిత్రా తన సహచర మంత్రులకు వివరించారు.

కామరాజ్‌కు, ప్రధానికి ఎంపిన రాజీనామా లేఖను ఆయన మంత్రివర్గ సమావేశంలో చదివి వినిపించారు. మిత్రాపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేస్తూ పదుపుడు శాసనసభ్యులు ఇటీవల విమర్శించిన సంగతి పాఠకులకు తెలిసినదే!

ఒరిస్సా కాంగ్రెస్ శాసనసభ పార్టీ సెప్టెంబరు 11 న సమావేశమయి మిత్రా రాజీనామా విషయాన్ని పరిశీలిస్తుంది.

ఈ సమావేశంలో నూతన నాయకుని కూడా ఎన్నుకుంటారు.

21 వ తేదీలోగా కొత్తమంత్రివర్గం

భువనేశ్వర్ సెప్టెంబరు 8

సెప్టెంబరు 21 వ తేదీలోగా ఒరిస్సాలో కొత్తమంత్రివర్గం ఏర్పడుతుందని తెలుస్తున్నది.

శాసనసభను అతిత్వరలో వాయిదా వేయాలని, స్పీకరును కోరటానికి, శ్రీ మిత్రా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డునుండి అనుమతి పొందారు.

విద్యార్థులు శాసనసభా భవనంపై దాడిచేసిన తదుపరి సెప్టెంబరు 10 న శాసనసభా సమావేశాన్ని వాయిదా వేశారు.

కొత్త నాయకుని ఎన్నుకోవడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజ్ ఒక తేదీని నిర్ణయించి తెలియ జేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాలాచారి శ్రీ మిత్రాకు టెలిగ్రాం పంపించారు.

మంత్రివర్గానికి సమన్వితమయిన వర్గం నుండి తెలియవస్తున్న సమాచారాన్ని బట్టి కామరాజ్ పథకం క్రింద రాజీనామా ఇచ్చిన శ్రీ బిజూ పట్నాయక్ మళ్ళీ ఒరిస్సా ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడవచ్చును. ఆయన కు పార్టీలో అత్యధిక మెజారిటీ వున్నదని వీరంటున్నారు

శ్రీ బిజూ పట్నాయక్ ఢిల్లీ నుండి నేడిక్కడికి వచ్చి రాష్ట్రపతితో గవర్నరు శ్రీ భోగను కలుసుకొని మాట్లాడారు.

రాజీనామాకు మిత్ర చెబుతున్న కారణాలు

విద్యార్థుల దాడినుండి శాసనసభ పవిత్రతను కాపాడలేనందుకు తనపై తానే శిక్ష విధించుకోవడానికై రాజీనామా చేస్తున్నట్లు శ్రీ బిరేన్ మిత్ర శ్రీ కామరాజ్‌కు వ్రాసిన లేఖలో చెప్పారు

విద్యార్థులపై కాల్పులు జరపటానికి పోలీసులకు అనుమతి నిరాకరించానని, అలా అనుమతించివుంటే ఎన్నో ప్రాణాలు బలిదీసుకోయి వుండేవని శ్రీ మిత్రా వివరించారు.

చైనావారు 'సిక్కిం'లోకి చొచ్చుకొనిరావటంపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

చైనాదళాలు ఇటీవల సిక్కిం ప్రాంతంలోకి చొచ్చుకొనిరావటంపట్ల రాజ్యసభలో ప్రతిపక్షసభ్యులు కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ రక్షక సన్నాహాలను గురించి తెలియజేయవలసినదిగా కోరారు.

"అవసరమైన జాగ్రత్తలన్నీ తీసికోబడ్డాయని సరిహద్దుపై మన బలాలు పటిష్టంచేయబడ్డాయని" లోక్‌సభలో క్రిందటిరోజు తాను చేసిన ప్రకటనకే రక్షణ అయుధాల ఉత్పత్తి మంత్రి శ్రీ ఎ. యమ్. థామస్ పునరుక్తం చేశారు దేశ భద్రతను దృష్టిలో పెట్టుకొని మన గస్తీదళాలు కావలాకాస్తున్న ప్రాంతాల వివరాలను ప్రకటించజాలనని శ్రీ థామస్ అన్నారు

జనసంఘ సభ్యుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ ప్రత్యేక్ష సభ్యుడు శ్రీ దయాళ్ పట్నీ దేశభద్రత విషయంలో ప్రభుత్వ దర్యలపై తీవ్ర సందేహాలను వెలిబుచ్చారు.

సిక్కిం ప్రాంతంలోకి చైనా దళాలు చొచ్చుకొని వచ్చినప్పుడు, ఆ ప్రాంతంలో భారత వైన్యాలు ఉన్నవా, లేక ఈ వార్తను ఆ ప్రాంతంలో గ్రామీణులు సైనికాధికారులకు

నాటో - వార్సా రాజ్య కూటముల మధ్య నిర్మాణ సంధి. మొదలయినవి సమావేశ దర్శ కార్యక్రమాలలో వున్నాయి.

సభకు రాల్ఫబంచ్, ఐ.సి.ఎం. సుల్లోవ్ జరగ తరవుగ హాజరవుతారు.

ఈ నెల 9 నుంచి 12 వరకూ ప్రాగలో సన్నాహక సంఘం సమావేశం అవుతుంది.

సన్యాల్ హత్య

(1 వ పేజీ తరువాయి)

శ్రీ హలీ రాజ్యసభలో ప్రకటన చేసిన వెంటనే అనేకమందిసభ్యులు ప్రశ్నలవర్షంకురిపించారు.

శ్రీ భూపేష్‌గుప్త (కమ్యూ) మంత్రులు, ఉన్నతాధికారులు నివసిస్తున్న ఈ ప్రాంతంలో రాత్రిపుట పోలీసు గస్తీ ఎందుకు సరిగా వుండడంలేదో తాను తెలుసుకో గోరుతున్నానన్నాడు. ఆ సమయంలో ఆ ప్రాంతంలో పోలీసులు గస్తీ కాస్తూ వుండాలి ఈ దుస్సంఘటన జరిగిన సమయంలో పోలీసులు ఏమీ కనుగొనలేని పరిస్థితిలో ఎందుకున్నారో ప్రభుత్వం సంతాయిషీ యివ్వాలి. ఈ హత్యకు దొంగతనమే కారణమని హోం మంత్రి కూడా చెప్పలేక పోతున్నాడు. అందువల్ల ఇది ముందుగా పథకం వేసుకొని చేసిన హత్యేనని భావించవలసి వస్తూవుంది.

'దిగ్విజయ గొరిపే' ఈ హత్యోదంతంపై దర్యాప్తు జరపడానికి ప్రభుత్వం ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని రాజ్యసభలో ప్రతిపక్షసభ్యులు నేడు డిమాండ్ చేశారు.

పి. యన్, సర్పూ (కాంగ్రెస్)మాట్లాడుతూ సన్యాల్ గృహంలో దొంగతన మేదీజరగలేదు. ఇది కేవలం హత్యామాత్రమే. ఈ విషయమంతా చాలా అనుమానాస్పదమైన వ్యవహారంగా కనిపిస్తున్నదని అన్నారు.

ఈ హత్యకు కారణమేదో తెలుసుకోగోరుతున్నామనీ, అందువల్ల దీనికి సంబంధించిన అన్ని వ్యవహారాలు తెలిసేదుకుగాను దర్యాప్తుకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని డిమాండ్ చేశారు.

భూపేష్‌గుప్త: కేంద్ర రాజధాని నగరంలో జరిగిన ఈ దారుణ హత్యపై ప్రభుత్వం తక్షణమే ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

సన్యాల్‌కు అప్పగించిన పత్రాలు

సన్యాల్‌కు ప్రభుత్వం ఏవైనా పత్రాలను అప్పగించిందా లేదా ప్రభుత్వం తెలియజేయాలని కూడా సభ్యులు డిమాండ్ చేశారు ఒకవేళ ప్రభుత్వ పైళ్లు, పత్రాలు సన్యాల్‌వద్ద ఉన్నపక్షంలో ఆయన హత్యానంతరం ఇవి దొంగిలింపబడలేదని హామీ యివ్వాలని కూడా సభ్యులు డిమాండ్ చేశారు

పట్టుబడ ఈ విషయాన్ని అవసరంగా సాగలాగవద్దని కేంద్రమంత్రి హలీ అన్నారు.

సన్యాల్ కుటుంబం ప్రస్తుతం అక్కడలేదనీ సన్యాల్‌కు అప్పగించిన ప్రభుత్వ పత్రాలు ఆ యింటిలో వున్నాయో లేవో తెలుసుకొని, ఒకవేళ అవి అవ్యక్తమైన పత్రంలో వాటిని కనుగొనడానికి ప్రభుత్వం అన్ని దర్యలూ తీసుకుంటుందనీ అన్నారు. హత్యోదంతం దర్యాప్తు సందర్భంలోనే సన్యాల్‌కు అప్పగించిన పైళ్ళ దర్యాప్తు కూడా కొనసాగించబడుతుందని ఆయన చెప్పారు.

అలమరనుండి ఏమైనా వస్తువులు పోయినట్లు తెలిసిందా? అన్న ప్రశ్నకు హలీ సమాధానమిస్తూ, ఈ విషయం సన్యాల్ కుటుంబం వచ్చిన తరువాత తెలియాల్సిందే నన్నారు. సన్యాల్‌ను హత్యచేసిన గదికి కొద్ది దూరంలో కాలాల గుర్తు లుండవని ఆయన అన్నారు.

ఈ హత్య వెనుక రాజకీయ కుట్ర ఉన్నదేమో తెలుసుకోవాలని యస్. యస్. పి. సభ్యుడు గౌరీ శంకర్ ప్రభుత్వాన్నడిగారు.

ఈ హత్యతో ఎలాటి గొప్ప వ్యక్తులకు సంబంధమున్నట్లు బయటపడలేదనీ, రాజకీయంగా వారంటే గొప్ప వ్యక్తులైనప్పటికీ, ఎలాటి ఒత్తి

హిందుస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్,

నిజాం షుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్స్, B-1 - 174, పతే మైదాన్ రోడ్,
హైదరాబాద్ - 1 (ఆం ప్ర)
(భారత ప్రభుత్వ యాజమాన్యం క్రింద నడపబడుచున్నది.)

ప్రకటన నెం. HMT/AD/HYD R/010

కావలెను

1 ఉద్యోగము : సూపర్‌వైజర్ (సివిల్ ఇంజనీరింగ్)
జీతపు స్కేలు . రు. 350 – 25 – 600
వయస్సు 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు మరియు అనుభవము : అభ్యర్థులు గుర్తింపబడిన విశ్వవిద్యాలయం యొక్క సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్‌గాని లేదా డిప్లొమాగాని కలిగి, టాప్ ప్లానింగ్ మరియు రోడ్లయొక్క నమూనాలు, కాలిబరీ మరియు యితర తత్సంబంధమైనవనులలో గ్రాడ్యుయేషైన యెడల 3 సంవత్సరములు, డిప్లొమా కల్గియున్న యెడల 5 సంవత్సరములు కనీస అనుభవముకల్గి యుండవలెను

2 ఉద్యోగము : సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్)
జీతపు స్కేలు రు. 350 – 25 – 600
వయస్సు : 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు మరియు అనుభవము : అభ్యర్థులు గుర్తింపబడిన విశ్వవిద్యాలయం యొక్క ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ లేదా డిప్లొమాగాని కలిగియుండి ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పుటలోను, కేబుల్స్ వేయుటలోను మరియు వాటిని నిర్వహించుటలోను గ్రాడ్యుయేట్స్ అయిన యెడల 3 సంవత్సరములు, డిప్లొమా అయిన యెడల 5 సంవత్సరములు కనీస అనుభవముకల్గి యుండవలెను.

3 ఉద్యోగము : సూపర్‌వైజర్ (టూల్ షాప్రెనింగ్)
జీతపు స్కేలు : రు. 350– 25– 600
వయస్సు . 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు మరియు అనుభవము : అభ్యర్థులు గుర్తింపబడిన విశ్వవిద్యాలయంయొక్క మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ అయినవారు లేదా డిప్లొమాగాని కలిగి యుండి చిన్నపరికరములు తయారుచేయుట లేదా మెషీన్‌టూల్స్ ఫ్యాక్టరీ లేదా అలైడ్ మెటల్ ఇండస్ట్రీలో గ్రాడ్యుయేట్ అయిన యెడల 3 సంవత్సరములు, డిప్లొమా అయిన 5 సంవత్సరములు కనీస అనుభవము కలిగియుండవలెను. తయారుచేయ పరిశ్రమలో టూల్‌క్రిప్స్ మరియు టూల్‌షార్పెనింగ్‌లో పనిచేయుచున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును.

4. ఉద్యోగము : సూపర్‌వైజర్ (హీట్‌ట్రీట్‌మెంట్ & ప్లేటింగ్).
జీతపు స్కేలు : రు. 350 – 25 – 600
వయస్సు : 30 సంవత్సరములకు మించియుండరాదు.
అర్హతలు మరియు అనుభవము : అభ్యర్థులు మెటలర్జికల్ లేక కెమిస్ట్రీ మెయిన్‌గా సైన్సు గ్రాడ్యుయేట్ అయివుండి ఏదైనా మెషీన్‌టూల్ పరిశ్రమయొక్క హీట్‌ట్రీట్‌మెంట్ విభాగములోను, మరియు ఎలక్ట్రికాప్లేటింగ్ పనిచేసే పర్నేస్‌యొక్క పనివిభాగము తెలిసిన మెటలర్జిస్టు అయిన యెడల 3 సంవత్సరములు, సైన్సు గ్రాడ్యుయేట్ అయిన 5 సంవత్సరములు కనీస అనుభవం కల్గియుండవలెను.

5 ఉద్యోగము : సూపర్‌వైజర్ (ట్రైనింగ్ సెంటరు)
జీతపు స్కేలు : రు. 350 – 25 – 600
వయస్సు 30 సంవత్సరములకు మించియుండరాదు.
అర్హతలు మరియు అనుభవము : అభ్యర్థులు గుర్తింపబడిన, విశ్వవిద్యాలయంయొక్క మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ అయినగాని లేక డిప్లొమాగాని కల్గియుండి, పాలిటెక్నిక్‌లోగాని లేక మరి యేదైనా పరిశ్రమకు అనుబంధింపబడిన ట్రైనింగ్ కేంద్రములో గ్రాడ్యుయేట్ అయిన 3 సంవత్సరములు, డిప్లొమా అయిన 5 సంవత్సరములు కనీస అనుభవము కలిగి యుండవలెను.

6. ఉద్యోగము సూపర్‌వైజర్ (పాట్రన్ మేకింగ్).
జీతపు స్కేలు : రూ. 350 – 25 – 600.
వయస్సు : 30 సంవత్సరములకు మించి ఉండరాదు.
అర్హతలు, మరియు అనుభవము : అభ్యర్థులు గుర్తింపబడిన, విశ్వవిద్యాలయం యొక్క మెకానికల్ ఇంజనీరింగులో గ్రాడ్యుయేట్ అయినగాని, లేక డిప్లొమాగాని కలిగియుండి, మెషీన్‌టూల్స్ పరిశ్రమకు అనుబంధింపబడిన ప్రసిద్ధిగాంచిన పాట్రన్ షాపులో గాని, లేదా అలైడ్ మెటల్ ఇండస్ట్రీలో గాని పై విద్యార్హతల క్రమంలో వరుసగా కనీసం 3, మరియు 5 సంవత్సరములు ప్రత్యక్ష అనుభవము కలిగి యుండవలెను.

7. ఉద్యోగము : సూపర్‌వైజర్ (షీట్ మెటల్/ వెల్డింగ్).
జీతపు స్కేలు : రూ. 350 – 25 – 600
వయస్సు : 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు, మరియు అనుభవము అభ్యర్థులు గుర్తింపబడిన విశ్వవిద్యాలయంయొక్క మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ అయినగాని లేక డిప్లొమాగాని కలిగియుండి స్ట్రక్చరల్ వర్క్‌షాపులోగాని లేక మెషీన్‌టూల్ ఫ్యాక్టరీలోగాని ఫాబ్రికేషన్ మరియు వెల్డింగ్‌లో విద్యార్హతల క్రమంలో వరుసగా కనీసం 3 మరియు 5 సంవత్సరముల అనుభవముకలిగి యుండవలెను.

8. ఉద్యోగము : సీనియర్ లేబొరేటరీ అసిస్టెంటు 'A'
జీతపు స్కేలు రు. 350 – 25 – 600.
వయస్సు . 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు మరియు అనుభవము అభ్యర్థులు గుర్తింపబడిన విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలతో సైన్సు గ్రాడ్యుయేట్ అయివుండి, మెటలర్జికల్ లేబొరేటరీలో కనీసం 5 సంవత్సరముల అనుభవముకలిగి యుండవలెను

9. ఉద్యోగము : సీనియర్ లేబొరేటరీ అసిస్టెంటు 'B'
జీతపు స్కేలు . రు. 240 – 18 – 420 – 20 – 440.
వయస్సు : 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు మరియు అనుభవము : అభ్యర్థులు గుర్తింపబడిన విశ్వ విద్యాలయంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలతో సైన్సు గ్రాడ్యుయేట్స్ అయివుండి, మెటలర్జికల్ లేబొరేటరీలో కనీసం 3 సంవత్సరముల అనుభవముకలి యుండవలెను.

10 ఉద్యోగము : డ్రాఫ్ట్స్‌మన్ 'A' (సివిల్)
జీతపు స్కేలు : రు. 160 – 12 – 280 – 15 – 310.
వయస్సు 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు మరియు అనుభవము అభ్యర్థులు గుర్తింపబడిన సంస్థ యొక్క సివిల్ ఇంజనీరింగ్ డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌లో సర్టిఫికేట్ కలిగి మరియు ఆర్కిటెక్చరల్ సంస్థలో నమూనా 3–5 సంవత్సరములు పనిచేసినగాని లేక ప్రసిద్ధిగాంచిన సివిల్ ఇంజనీరింగ్ సంస్థలో గాని పనిచేసి యుండవలెను.

11 ఉద్యోగము డ్రాఫ్ట్స్‌మన్ 'A' (మెకానికల్)
జీతపు స్కేలు : రు 160 – 12 – 280 – 15 – 310.
వయస్సు 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు మరియు అనుభవము : అభ్యర్థులు మెకానికల్ ఇంజనీరింగ్ డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌లో సర్టిఫికేట్ కలిగివుండవలెను. లేదా గుర్తింపబడిన వృత్తి విద్యాసంస్థయొక్క మోడరన్ మెషీన్ టూల్ ఫ్యాక్టరీ డిజైన్ ఆఫీసునందు మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌లో 3 నుండి 5 సంవత్సరముల ప్రత్యక్ష అనుభవము లేదా పూర్తిగా మెషీన్‌టూల్స్ డిజైన్ చేయుటకు ఏర్పడిన అల్లైడ్ మెటల్ పరిశ్రమలో పనిచేసి, మెషీన్‌టూల్స్ యొక్క డ్రాఫ్టింగ్‌పని, జిగ్స్, ఫిక్చర్స్ మరియు సున్నితమైన మెషీన్‌టూల్స్‌కు కావలసిన విశిష్టమైన గేజ్‌లో ఉత్పత్తిచేయుటలో సంపూర్ణ వివరణ కలిగియుండవలెను.

12. ఉద్యోగము , అర్టిజాన్ శిక్షణకు.
శిక్షణ భృత్యము : నెలకి రు. 150 (ఒకే మొత్తముగా)
శిక్షణకాలము అనంతరం జీతపు స్కేలు : రు. 195-15-375
వయస్సు : 30 సంవత్సరములకు మించి యుండరాదు.
అర్హతలు : గుర్తింపబడిన పాలిటెక్నిక్ నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో 3 సంవత్సరముల డిప్లొమాకలిగి మరియు ప్రసిద్ధిగాంచిన ఇంజనీరింగ్ వర్క్‌షాపులో 2 నుండి 3 సంవత్సరములు ప్రత్యక్ష అనుభవమున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఎన్నిక చేయబడిన అభ్యర్థులు ట్రైనింగ్‌కాలము కాక 3 సంవత్సరముల కాలము కంపెనీకి సేవ చేయుదుమని సర్వీసు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలయును.

గమనిక
1. అన్ని ఇతర విషయములలో సమానార్హతలు కలిగివుండి షెడ్యూల్డు కులము/ జాతి అభ్యర్థులయిన ప్రాధాన్యత ఇవ్వబడును.
2. అధిక అర్హతలు కలిగియున్నవారిపట్ల, వయస్సు, అనుభవము మీరలేరు

నిబంధనల విషయంలో సడలింపుచేయబడును.
3. స్కూలు లేక, కాలేజీ అధికారులచే నమోదు చేయబడిన లేదా కంపెనీ యొక్క మెడికల్ ఆఫీసరుచే గుర్తింపబడిన వయస్సును మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడును

దరఖాస్తు ఫారములకొరకు జాయింట్ జనరల్ మేనేజరు, హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ లిమిటెడ్, నిజాం షుగర్‌ఫ్యాక్టరీ బిల్డింగ్స్, పతే మైదాన్‌రోడ్ – హైద్రాబాద్ వారికి స్వంత చిరునామాకలిగి స్టాంపులు అంటింపబడిన కవరుతోపాటుగా సీరియల్ నెం 1 నుండి 8 వరకు రు. 1/- పోస్టల్ ఆర్డరు, మరియు సీరియల్ నెం. 9 నుండి 12 వరకు 50 పైసల పోస్టల్ ఆర్డరు జతచేసి పంపి దరఖాస్తు ఫారములు పొందవచ్చును. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములు దిగువ నుదటకం చేసినవారికి ది 30-9-1964 వ తేదీలోగా చేరవలయును. అభ్యర్థులు తాము ఏ ఉద్యోగమునకు దరఖాస్తుచేయుచున్నది స్పష్టముగా కవరుపైన వ్రాయవలయును.

భారతప్రభుత్వం, లేదా భారతప్రభుత్వ పర్యవేక్షణక్రింద నున్న, లేదా భారతప్రభుత్వ యాజమాన్యం క్రింద నడుపబడుచున్న సంస్థలలో పనిచేయుచున్నవారు తమ దరఖాస్తులను ఆయా విభాగపు అధికారుల ద్వారా పంపవలయును.

ఎన్నికచేయబడిన ఇతర ప్రదేశములకు చెందిన అభ్యర్థులకు కంపెనీ నిబంధనల ననుసరించి రాను – పోను రైలు ఛార్జీలు యివ్వబడును.

గమనిక :
దరఖాస్తులు స్వీకరించుటకు నిర్ణయించిన చివరితేదీ తదనంతరం నెల దినముల లోగా ఏ విధమైన సమాచారము అందని అభ్యర్థులు వారిని పరీక్షకుగాని, మరియు ఇంటర్వ్యూకుగాని పిలువబడినట్లుగా గుర్తింపవలయును

అన్ని ఉత్తర ప్రత్యుత్తరములు దిగువ వారితో జరపవలయును

జాయింట్ జనరల్ మేనేజరు
హిందూస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్,
నిజాం షుగర్‌ఫ్యాక్టరీ బిల్డింగ్స్, పతే మైదాన్ రోడ్,
హైద్రాబాద్- (ఆం. ప్ర.)

Account Test. Andhrapradesh
Executive Officers, Parts I, II P W D, Zillaparishad & Headmasters Postal Tution Offered Apply for free prospectus
ACCOUNT TEST INSTITUTE, P B No 760 MADRAS - 8

రు 1000 సంపాదించండి !
మీ ఖాళీసైములో రు 1000 లు సంపాదించుకోండి. ఉచిత సాహిత్యమునకు అడగండి.
MUSSOORIE HOSIERY.
LUDHIANA - 78

టెండరు నోటీసు

కొల్లిపర పంచాయతి తెనాలితాలూకా

ఈ క్రింద నుదహరించిన వస్తువులు సప్లయిచేయుటకు సీల్డు కొటేషన్లు 19-9-64 వ తేదీ సా॥ 4 గం॥లవరకు తీసికొన బడును. నదరు సీల్డు కొటేషన్లు అదే రోజు సా॥ 4 గం॥ 15 ని॥ లకు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

1. 1964-65 సం॥నకు ప్రజారోగ్యపు నిర్బంధికి కావలసిన యూనిఫారము దుస్తులు, పాదరక్షలు సప్లయిచేయుటకు, యూనిఫారము డ్రెస్సు కుట్టుకూలికిని

2. గుంటూరు జిల్లా ఆరోగ్య శాఖాధికారి గారి అర్. సి. నెం. 309/64 తేదీ 18-8-64 లో ఉపయోగించిన మందులు సప్లయి చేయుటకు.

(సం) జి ఎ కరీం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
కొల్లిపర, 7-9-64.

మలావి ప్రధానిపై కుట్ర వైఫల్యం

అయిదుగురు మంత్రులకు ఉద్వాసన

జోంబా, సెప్టెంబరు 9

మలావీ మంత్రులు కొందరు తలపెట్టిన తిరుగుబాటును ప్రధాని హేస్టింగ్స్ బాండా అణచివేసి, నేడు పార్లమెంటు విశ్వాసాన్ని పొందగలిగారు.

నదకొండు గంటలపాటు ఏకధాటిగుపున సాగిన పార్లమెంటు సమావేశంనుంచి విశేషగా ఇయటకు వచ్చిన ప్రధాని బాండా కంటబడగానే పార్లమెంటు భవనం ఎదుట అశ్రుతతో ఎదురు చూస్తున్న పెద్ద ప్రజాసమూహం పట్టరాని ఆనందోత్సాహంతో హర్షధ్వానాలు చేశారు.

"చైనా పురిగొల్పిన తిరుగుబాటు"

మంత్రివర్గంలోని తన సహచరులు కొందరిని చైనా పురిగొల్పి, తిరుగుబాటు చేయించడానికి ప్రయత్నించినదని ప్రధాని బాండా పార్లమెంటు సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

దార్ ఎస్ సలామ్‌లోని చైనా రాయబారి తనను రెండు పర్యాయాలు కలుసుకొని, మలావీ కనుక చైనాను గుర్తిస్తే చైనా ప్రభుత్వం మలావీ ప్రభుత్వానికి 60 లక్షల పౌండు అప్పుగా యివ్వగలదని చెప్పారనీ, దానికి తాను ఔ నని గాని, లే దని గాని సమాధానం చెప్పలేదని ప్రధాని బాండా వివరించారు.

తరువాత తన మంత్రి వర్గంలోని కొందరు సభ్యులు దార్‌ఎస్‌సలామ్‌లోని గేమ్‌పార్క్సును తిలకించడానికి వెళ్లారనీ, ఆ సందర్భంగా అక్కడ చైనా రాయబారి ఆ మంత్రులతో మంతనాలు సాగించారని. మలావీ కనుక చైనాను గుర్తిస్తే తాను కోటీ 80 లక్షల పౌండు అప్పు యివ్వగలమని ఆ రాయబారి మలావీ మంత్రులకు వాగ్దానం చేశాడని ఆయన వెల్లడించాడు

దానిపై ఆ మంత్రులు స్వదేశం తిరిగి రాగానే, చైనాను గుర్తించాలంటూ సభ్యుల పాగారని ఆయన అన్నారు.

"మంత్రివర్గంలో ఇలాంటి అవిధేయతను, అనైక్యతను, తిరుగుబాటును నేను సహించవలసిందేనా? మీరే చెప్పండి' అని డాక్టరు బాండా పార్లమెంటును కోరారు.

'సైనికులాన్నిచూసి బెదిరింపులను చూసి యితర ప్రధాన మంత్రులు తమ అధికారాలను వశపర్చినంత మాత్రాన నేనుకూడా అలాగే చేయాలనుకుంటా? అని ఆయన ప్రశ్నించారు.

"నేను మీకుతప్ప, పార్లమెంటుకు మినహా నా అధికారాన్ని మరెవ్వరికి వశపర్చబోను" అని డాక్టరు బాండా ప్రకటించగానే, పార్లమెంటు సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

మీరు కోరిన మరుక్షణం నేను పదవి నుంచి వైదొలగాలను" అని కూడా ఆయన అన్నారు.

'తిరుగుబాటు చేసిన మంత్రులు చుమ్మీకి గాని, ట్యూనోకిగాని, చిసిజాకుగాని అధికారం ధారాదత్తం చేయబోను. అవసరమయితే ప్రాణాల నయినా అర్పిస్తానుగాని, అందుకు ఎన్నడూ అంగీకరించబోను" అని ఆయన స్పష్టం చేశారు.

అయిదుగురు మంత్రుల బర్తరఫ్

మలావీ మంత్రివర్గంలోని అయిదుగురు మంత్రులు బర్తరఫు చేయబడమో, రాజీనామా బలవ్వడమో జరిగింది.

తమ ప్రసంగం ఆదిన అట నెగ్గితే మొదట తనను హత్యచేసి, తరువాత దేశంలో రక్తపు టేరులు పారించి పుండేవారని డాక్టరు బాండా తన ప్రసంగంలో పేర్కొన్నారు.

మలావీ ప్రభుత్వంలోని విదేశాంగ మంత్రిని న్యాయశాఖామంత్రినీ, అభివృద్ధిశాఖామంత్రినీ, బర్తరఫు చేశారు.

తరువాత హోం మంత్రి, కార్మిక శాఖా మంత్రి తమ పదవులకు రాజీనామా యిచ్చారని వారంతా నేడు పార్లమెంటు సమావేశంలో వెనుక సీట్లలో కూర్చున్నారు.

చైనా రాయబార కార్యాలయం మౌనం

దార్‌ఎస్‌సలామ్‌లోని చైనా రాయబార కార్యాలయానికి పత్రికా విలేకరులు వెళ్ళి, మలావీ ప్రధాని డాక్టరు బాండా చైనాపై చేస్తున్న ఆరోపణలపై వ్యాఖ్యానించవలసినదిగా కోరితే, "మా కార్యాలయం మూసివేయబడింది"టూ చైనా దౌత్యప్రతినిధులు వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ఆంధ్ర యూనివర్శిటీ

ఎం. కామ్ పరీక్ష

వాల్తేరు, సెప్టెంబరు 8

జూన్ నెలలో జరిపిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎం. కామ్ పరీక్షలో దిగువ విద్యార్థులు వుత్తీర్ణులయ్యారు.

ఎం. కామ్. డిగ్రీపరీక్ష [ఫైనల్]

మొదటి తరగతి: 1513 16 31 32.
రెండోతరగతి 1508 నుండి 12 14 15 17 నుండి 24 26 28 29 30 33 34 36 నుండి 42 44 46 నుండి 52.

ఎం. బి. ఏ. డిగ్రీపరీక్ష

మొదటి తరగతి: 1561.
రెండవ తరగతి: 1554 నుండి 58 60 62 నుండి 73

జోర్డాన్ నదీ ప్రాజెక్టుల నిర్మాణం

అరబ్బు రాజ్యాధిపతుల సమావేశ ప్రకటన

అలగ్జాండ్రియా, సెప్టెంబరు 9

జోర్డాన్ నదీ జలాల తరలింపును వ్యతిరేకిస్తూ ఇజ్రాయిల్ యుద్ధానికి పూనుకొంటే సైనిక చర్యలేం తీసుకోవాలనే విషయమై అరబ్బు రాజ్యాధిపతుల సభ మూడు రోజులు చర్చించి తుది నిర్ణయం చేసింది.

ఈ విషయమై రాజ్యాధిపతులమధ్య ఏకాభిప్రాయం కుదిరిందని ప్రకటించబడింది.

చాల ప్రధానమైన సమస్యలు తలఎత్తేయనీ, వానికి పరిష్కార మార్గాలను సమావేశం కనుగొన్నదనీ, తత్ఫలితంగా సైనిక గమ్యాలు విజయవంతంగా కొనసాగించేందుకు అవకాశం ఏర్పడిందనీ ఆ ప్రకటన తెలిపింది.

నిర్ణయం ప్రకారం జోర్డాన్ నదీ ప్రాజెక్టుల ప్రాథమిక కార్యక్రమాలకోసమూ, అరబ్బు సేనలను బలపరచడంకోసమూ రాబోయే ఎదిసంవత్సరాలలో 15 కోట్ల పౌండుల వ్యయాన్ని సమావేశం కేటాయించింది.

వెంటనే అగ్రశ్రేణిసున్న అరబ్బుసేనలను దృఢపరిచేందుకు 75 లక్షల పౌండులను సమావేశం కేటాయించింది.

అరబ్బుఐక్య సైన్యాధిపతి అధీనంలో వుండే అరబ్బు సేనలను తన సరిహద్దుల అవలసిరియా – జెరూసలెంలో వుంచుకోవచ్చుననీ, ఇజ్రాయిల్ గనక దాడిచేస్తే ఆ ఐక్య సైన్యాలు తన దేశంలోకి రావచ్చుననీ జోర్డాన్ రాజు అంగీకరించాడు.

ఐక్య అరబ్ సైన్యాలను సంసిద్ధంచేయడం కోసే జోర్డాన్ నదీ ప్రాజెక్టుపని ప్రారంభ మవుతుంది.

సైప్రస్ మధ్యవర్తి తామియోజా మరణం

హెల్సింకీ, సెప్టెంబరు 9

సైప్రస్‌లో జరిగిన తరహాపు మధ్యవర్తిగా పనిచేసిన శ్రీ సకారితామియోజామరణించారు

గతమాసం సైప్రస్ సమస్యపై జెనీవాలో ఒక సమావేశంలో పాల్గొంటున్న సమయంలో పక్షవాతం వచ్చింది కొద్దిరోజుల తర్వాత వైద్యుల్‌కోసం హెల్సింకీ తీసుకెళ్ళారు.

అక్కడ ఆయన పరిస్థితి క్షీణించి, సగత ఏర్పడి మరణించారనిని వైద్యులు ప్రకటించారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7

6 వ తేదీ అర్ధరాత్రినుంచి నాగభూమిలో యుద్ధ విరమణ జరిగి ఎనిమిదేళ్ళుగా భారతీయ సైన్యదళాలు నిర్వహిస్తున్న గుమరుతర పోరాటం ముగిసింది.

నవంబరు నెలలో పూల్‌పూర్‌లో ఉపఎన్నిక

నెహ్రూ మృతి కారణంగా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

జవహర్‌లాల్ నెహ్రూ మృతి కారణంగా ఖాళీ ఏర్పడిన పూల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నవంబరు 22 న ఉప ఎన్నిక జరుగుతుందని, ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

వాల్కాట్ పరారీపై విచారణ వివరాలు

సభ కందచేయమని లోక్‌సభ స్పీకర్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

పశ్చిమబంగ్ విమానాశ్రయంనుంచి గత సంవత్సరం డేనియల్ వాల్కాట్ అధికారుల కళ్ళుకప్పి పారిపోయిన ఉదంతంపై విచారణ జరిపిన అధికారి నివేదికను ఈ సమావేశంలో పార్లమెంటుకు అందచేయమని స్పీకర్ శ్రీ హుకుంసింగ్ నేడు పౌర వైమానికశాఖ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగోను కోరారు.

వాల్కాట్ పరారీ విషయమై అధికారి నివేదిక, దానిపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వగైరా విషయాలకు సంబంధించిన సమాచారాన్ని త్వరలో సభవారికి అందచేస్తామని అంతకు ముందు మంత్రి చెప్పారు.

నేపాల్ వరాజయాల విషయంలో సభకు సమర్పించిన సంక్షిప్త వివేదిక మా కక్కర లేదు అని నాడ్‌పాయ్ అన్నారు.

ఈ విషయమై వచ్చిన అనేక ఉప ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ వీ వరిస్థితిలో అనుమతి లేకుండా వాల్కాట్ పారిపోగలిగింది వరిశీలించడానికి విచారణ జరిగిందని అన్నారు.

వాల్కాట్ పరారీ కావడానికి ముందు ఢిల్లీ ఎయిర్‌పోర్టు జిల్లా మేనేజరుకు అధికారివున్న మాట వాస్తవమేనా ఆ అధికారికి వాల్కాట్ పరారీ ఘటనలో సంబంధం వుందా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ విచారణలో అటువంటిదేమీ తేలలేదన్నారు.

3 వ వారం
శ్రీనివాసమహల్ – విజయవాడ
విజయా టాకీస్ – రాజమండ్రి

ఎన్. డి. వరంగ్ సమర్పించు
పెహనాయ్
(పూర్తి ఈస్టుమన్ కలర్)
* రాజశ్రీ శాంతారామ్ * శశికళ
* జానీవాకర్ వగయిరా.
మ్యూజిక్ రవి – డైరెక్షన్: వరంగ్
త్వరలో: పాయిజాబా – కర్నూలు
—పూర్ణా రిలీజ్
NAVRANG

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్టాకువారి కొంగ మార్కు మందు ప్రాణదానమిచ్చును పిల్లలకు సంతపించు కోరింత దగ్గుకు నివారణకర మైన మందు 8 ఆమావాస్యలు పోవలయునని యేమారవద్దు 8 రోజులలో తప్పక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును.
జి. ఎస్. స్టియర్స్ & కో.,
మద్రాసు-1.
ఆంధ్రప్రదేశ్ పోల్ డిస్ట్రిబ్యూటర్లు:
సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్,
రాంగోపాల్ పేట విజయవాడ-1.

నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడతాలూకా, పెదమద్దాలి గ్రామపంచాయతీ 1962-63 సంవత్సరముకు రోడ్లు కంట్రాక్టరు. శ్రీ దండమూడి బసవశంకరరావుగారు (1) విశ్వనాథం వీధికి కంకర వేయుట, (2) పాయిఖానా వీధికి రబ్బీషు వేయుటను యింతవరకు పూర్తి చేయలేకపోయినందున యీ పంచాయతీ Roc No 62/63 క్రింద రిజిష్టరు నోటీసులు తీసుకోనందున యీ ప్రకటన తరువాత 48 గంటలలోగా యీ ఆఫీసుకువచ్చి సమాధానము తెల్పుకొననియెడల సదరు పనులపై గాని, అందుకుగాను కట్టినధరావతులపైగాబిహాక్కు కోల్పోదురనియు, యిందుకుగాను ఖర్చుచేయబడిన మొత్తములను తిరిగి రాబట్టుకొనుటకు అధికారము కలిగియుండునని యిందుమూలముగా తెలియవర్చడమైనది.

కె. ప్రకాశరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పెదమద్దాలి పంచాయతీ గుడివాడతాలూకా,
కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

Roc No 562/64, Dated 3-9-64.

విజయవాడ తాలూకా కంకిపాడు పంచాయతీకి సంబంధించిన యీ దిగువ తెల్పిన పనులు చేయుటకుగాను ది 19-9-64 తేదీ సాయంత్రం 3 గం॥ వరకు సీల్డు టెండర్లు స్వీకరింపబడును అదేరోజు 3-30 గం॥ లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును మిగిలిన వివరములు ఈ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకోవచ్చును.

నం.	వివరములు	ఎస్టిమేటు మొత్తం	ధరావతు మొత్తం
1.	హరిజనవాడ బజార్లు రబ్బీషు చేయుట	రు. 800	రు. 40
2.	రంగా పార్కువద్ద బావి బోరింగు రిపేరు	250	15
3.	పట్టయ్యగారి బావిలో పూడికతీయుట	80	5
4	మాంపల్లి బావి బోరింగు రిపేరుచేయుట	200	10
5.	మాదిగగూడెం బావి రిపేరు చేయుట	200	15
6.	గాంధీపార్కు రేడియో రూము రిపేరు చేయుట	50	5
7.	రంగా పార్కు రేడియో రూము రిపేరు చేయుట	80	5
8.	బజార్లకు పైదుకాల్వలు త్రవ్వుట	140	10
9	మార్కెటు పెద్దు రిపేరు చేయుట	550	30
10.	ఓవర్ హెడ్ టాంకువద్ద యింప్రూమెంట్సు	1800	90
11.	సెన్నీరువారి వీధిలో బావి రిపేరు చేయుట	700	40
12.	R S No. 23/2 పబ్లిక్ లెట్రిన్ కట్టుట	2700	130
		7600	395

(సం.) సిహెచ్. ఎస్ ఆర్ చంద్రమూర్తి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇన్‌ఛార్జి,
గ్రామ పంచాయతీ కార్యాలయం, కంకిపాడు, 3-9-64.

కాశ్మీర్ విషయమై అమెరికాపై ఒత్తిడికే టర్కీ, ఇరాన్‌లతో పాకిస్తాన్ పొత్తు : సోవియట్ వ్యాఖ్యాత వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 8

కాశ్మీర్ సమస్యపై అమెరికా తమకు పూర్తిగా బలపరిచేలా ఒత్తిడి తేవడానికే పాకిస్తాన్ 'ఇస్తాంబుల్ త్రిమూర్తి కూటమి'లో చేరిందని సోవియట్ వ్యాఖ్యాత బస్కోవ్ "సోవియట్ స్కాయా రష్యా" అనే పత్రికలో వ్రాశారు.

బస్కోవ్ వ్రాసిన వ్యాసంలో ఇలావుంది

సెంటోకూటమిని విచ్ఛిన్నం చేస్తానని బెదిరిస్తూ కాశ్మీర్ సమస్యపై అమెరికా సహకారం పొందాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది.

సైప్రస్ సమస్యపై అమెరికానుండి ఇప్పటికన్న ఇంకా ఎక్కువ అమెరికాసహకారంపొందాలని టర్కీ ప్రయత్నిస్తున్నది. సెంటోకూటమికి నాయకత్వం వహిస్తున్న అమెరికా, అందులో ముఖ్యభాగస్వామి అయిన బ్రిటన్ అనుసరిస్తున్న విధానాలతో అసంతృప్తిచెందిన పాకిస్తాన్, టర్కీ, ఇరాన్ దేశాలు ఒక కూటమిగా ఏర్పడాలని చూస్తున్నాయి.

పాశ్చాత్య దేశాలనుండి ఇటువంటి సహాయము పొందటానికి ఆ త్రిమూర్తి కూటమిని ఈ దేశాలు స్థాపన నోటుగా ఉపయోగించుకుంటే వ్యవహారాలు పూర్వం మాదిరిగానే సాగుతూ వుంటాయి. కొత్త కృషిలాగా కొత్త సైనిక ఇస్తాలు, కొత్త రాజకీయ సమస్యలు – వీటికోసమేనా ఈ త్రిమూర్తి సమావేశం ఇస్తాంబుల్‌లో జరిగింది?

అర్థిక సమస్యలనుపరిష్కరించేందుకే తాము సమావేశమవుతున్నట్లు వీరు బయటికి కనిపించారు. అయితే, తమకు నాయకులైన అమెరికా, బ్రిటన్‌ల మధ్య అనియాలో అనుసరిస్తున్న విధానాలవల్ల అసంతృప్తి చెందబడ్డే ఈ మూడు దేశాలు సమావేశమయ్యాయని పాశ్చాత్యదేశాల పరిశీలకులే అభిప్రాయ పడుతున్నారు."

షేక్ అబ్దుల్లాతో బక్షీ మంతనాలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 9

కాశ్మీర్ మాజీ ప్రధాని శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ నేటి సాయంత్రం షేక్ అబ్దుల్లా జాతీయ సభ మాజీ కార్యదర్శి శ్రీ మౌలానా మహమ్మద్ సయ్యద్ మసూదీతో దాదాపు గంటసేపు చర్చలు జరిపారు.

గత నాలుగుమాసాలలో కాశ్మీర్‌లో వచ్చిన మార్పులపై స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి రాజగోపాలాచారితో షేక్ అబ్దుల్లా నేడు గంటసేప